

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 157 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం14 అక్టోబర్ 2025 | వెల : 4/-



## రెండో జాబితా విడుదల చేసిన పీకే..

- ఆ విషయంలో వీడని సస్పెన్స్..!
- ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌పై బరిలో దిగనున్న రాఘోపూర్ నుంచి పోటీ చేస్తానని గతంలో పీకే ప్రకటించారు
- అయితే ఇప్పటికే తన పార్టీ అభ్యర్థులతో రెండు జాబితాలు ప్రకటించిన ఆయన..
- రాఘోపూర్ స్థానాన్ని మాత్రం ఇంకా ఏ జాబితాలో పెట్టలేదు.



## రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవద్దు

- రాహుల్ 'ఓటు చోరీ' వ్యాఖ్యలపై పిల్.. తోసిపుచ్చిన సుప్రీం
- ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని తేల్చి చెప్పింది



## ప్రపంచానికి మరింత మంది ట్రంప్‌లు కావాలి

- ఇజ్రాయెల్ కనేసేట్ స్టాండింగ్ ఓవేషన్
- వచ్చే ఏడాది ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి ప్రతిపాదిస్తా
- బందీల విడుదలకు కృషి చేసిన ట్రంప్‌ను యూదు ప్రజలు వేల సంవత్సరాల పాటు గుర్తుంచుకుంటారు
- శాంతి స్థాపన కోసం ఆయన చేస్తున్నంతగా ఎవరూ చేయడం లేదు.

# సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి

- హాస్టళ్లలో బోధన, బోధనేతర సిబ్బందికి ముఖ గుర్తింపు హాజరు విధానం అమలు చేయాలి
- పూర్తి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో జవాబుదారీతనం కనిపించాలి
- విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీ చేయాలి
- విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలి
- సంక్షేమ హాస్టళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ కీలక సూచనలు



హైదరాబాద్

సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. హాస్టళ్లలో బోధన, బోధనేతర సిబ్బందికి ముఖ గుర్తింపు హాజరు విధానం అమలు చేయాలన్నారు. పూర్తి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో జవాబుదారీతనం కనిపించాలని స్పష్టం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, సంక్షేమశాఖలపై కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను సాంకేతిక పరిజ్ఞానంతో - మిగతా3లో



## నా మీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏం ఉంది?

- "మేడారం అభివృద్ధికి రూ.212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించాం
- నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం
- మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలి
- అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటాం
- కేవలం ప్రాంగణం అభివృద్ధి కోసమే రూ.101 కోట్లు కేటాయించాం.
- "నేను ఏంటో అందరికీ తెలుసు. రూ.70 కోట్ల కాంట్రాక్టు కోసం తాపత్రయపడే అవసరం లేదు
- నాపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మబుద్ధి కావడం లేదు

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గుర్తుపై మజ్లిస్ అభ్యర్థి పోటీ



హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పోటీ చేస్తోందా?మజ్లిస్ పోటీ చేస్తోందా? అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ గుర్తుపై మజ్లిస్ అభ్యర్థి పోటీ చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గతంలో మజ్లిస్ నుంచి పోటీ చేశారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మజ్లిస్ అధినేతను ఆయన కలిశారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. కార్యాలయంలో రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. " కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పాలనను జూబ్లీహిల్స్ ప్రజలు చూశారు. ఈ రెండు పార్టీలు నగరాన్ని అధ్వానంగా తయారు చేశాయి. విశ్వనగరం చేస్తామన్న భారత రాష్ట్ర సమితి.. విషాద నగరంగా మార్చింది. జూబ్లీహిల్స్ ప్రజలు భాజపాను ఆదరించాలి. నియోజకవర్గంలోని మేధావులు, సినీ ప్రముఖులు మా పార్టీకి ఓటు వేస్తారని ఆశిస్తున్నాం. ఇవాళ రాత్రి లేదా రేపు అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉంది" అని ఆయన తెలిపారు.



# భూముల ధరలకు రెక్కలు

- పేదల సంగతి అటుంచితే ఇప్పుడు మధ్య తరగతి ప్రజలకు కూడా అందుబాటులో లేకుండా పోయింది.
- బంగారం ఇప్పుడు ధనవంతులకు మాత్రమే అన్నట్లు పరిస్థితి మారింది.
- తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన తర్వాత, జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత భూముల ధరలు భారీగా పెరిగాయి
- గత ప్రభుత్వం కూడా భూముల విలువను పెంచింది
- తాజా పరిస్థితి చూస్తే మధ్య తరగతికి కూడా భూమి కొనే శక్తి లేకుండా పోయే ప్రమాదం కనిపిస్తోంది
- తెలంగాణ ప్రభుత్వం ఆదాయం కోసం తీసుకునే నిర్ణయంతో మధ్య తరగతికి భారంగా మారనుంది.

హైదరాబాద్

దేశంలో కొన్ని నెలలుగా బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. దీంతో పేదల సంగతి అటుంచితే ఇప్పుడు మధ్య తరగతి ప్రజలకు కూడా అందుబాటులో లేకుండా పోయింది. బంగారం ఇప్పుడు ధనవంతులకు మాత్రమే అన్నట్లు పరిస్థితి మారింది. ఇక భూముల ధరలు కూడా ఇలాగే మారుతున్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన తర్వాత, జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత భూముల ధరలు భారీగా పెరిగాయి. గత ప్రభుత్వం కూడా భూముల విలువను పెంచింది. దీంతో బంగారం లాగానే భూములు పేదలకు దూరమవుతున్నాయి. ప్రస్తుతం మధ్య తరగతికి అందుబాటులోనే ఉన్నాయి. కానీ తాజా పరిస్థితి చూస్తే మధ్య తరగతికి కూడా భూమి కొనే శక్తి లేకుండా పోయే ప్రమాదం కనిపిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఆదాయం కోసం తీసుకునే నిర్ణయంతో మధ్య తరగతికి భారంగా మారనుంది.తెలంగాణ రాష్ట్రం ఆస్తుల మార్కెట్ రేట్లను సమకాలీన విలువలకు సరిపరచడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో, ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వెలుపల, రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) సరిహద్దుల్లోపల, భూమి విలువలు సగటున 30% నుంచి 50% వరకు ఎగబాకనున్నాయి. ఫ్లాట్లు, అపార్ట్‌మెంట్ల విషయంలో ఈ పెరుగుదల 50% దాటవచ్చు, కొన్ని ప్రదేశాల్లో - మిగతా3లో

## మీ సేవ ద్వారా కొత్త షెడ్యూల్ కులాల వర్గీకరణ అమలు



- నాలుగు లక్షల మందికి లాభం
- ఇకపై పౌరులు తమ వర్గానికి సరిపడే ధ్రువపత్రాలను సులభంగా పొందగలరు,"
- "మీ సేవను ప్రతి పౌరుడికి వేగవంతమైన, న్యాయమైన, ఖచ్చితమైన సేవలు అందించే వేదికగా మేము తీర్చిదిద్దుతున్నాం
- ఈ చర్యలు తెలంగాణ ప్రభుత్వం సమానత్వం, సాంకేతిక సాధికారత పట్ల చూపిస్తున్న నిబద్ధతను ప్రతిబింబిస్తాయి,"

హైదరాబాద్

తెలంగాణలో కొత్త షెడ్యూల్ కులాల వర్గీకరణ విధానాన్ని 'మీ సేవ' కేంద్రాల ద్వారా విజయవంతంగా అమలు చేసినట్లు సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సోమవారం వెల్లడించారు. ఈ కొత్త విధానంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల మంది పౌరులు లాభపడనున్నారని ఆయన తెలిపారు. "రాష్ట్రంలోని అన్ని మీ సేవ కేంద్రాలను కొత్తగా ఉపవర్గీకరించిన షెడ్యూల్ కుల గ్రూపులతో అప్‌డేట్ చేశాం. ఇకపై పౌరులు తమ వర్గానికి సరిపడే ధ్రువపత్రాలను సులభంగా పొందగలరు," అని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణ చట్టం నంబర్ 15%-%2025 మరియు జీ.ఓ.ఎంఎస్. - మిగతా3లో



## భూటాన్ వల్లే బెంగాల్‌లో వరదలు.. పరిహారం చెల్లించాలి

- "భూటాన్ నుంచి ముంచుకొచ్చిన నదీ జలాల కారణంగానే మాకు నష్టం జరిగింది
- రాష్ట్ర ప్రభుత్వమే అన్ని సహాయక, పునరావాస చర్యలు చేపడుతోంది
- ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

## మద్రాస్ హైకోర్టుకు మందలింపు..

- కరూర్ కేసు సీబీఐకి అప్పగింత
- న్యాయసమ్మతమైన, పక్షపాతరహిత విచారణ అనేది పౌరుల హక్కు
- మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను దేశ సర్వోన్నత న్యాయస్థానం



## భూటాన్ వల్లే బెంగాల్‌లో వరదలు..

# పరిహారం చెల్లించాలి

ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో భారీ వరదలు బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే జల్‌పాయిగుడీ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక, పునరావాస చర్యలను ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భూటాన్ నుంచి వెల్లువెత్తిన జలప్రవాహం కారణంగానే వరదలు సంభవించాయని ఆరోపించారు. జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. "భూటాన్ నుంచి ముంచుకొచ్చిన నదీ జలాల కారణంగానే మాకు నష్టం జరిగింది. ఆ దేశం పరిహారం చెల్లించాలి" అని సీఎం మమతా బెనర్జీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే అన్ని సహాయక, పునరావాస చర్యలు చేపడుతోందన్నారు. కేంద్రం తరపున ఎటువంటి ఆర్థిక సాయం లేదని ఆరోపించారు. భారత్-భూటాన్ ఉమ్మడి నదీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, అందులో పశ్చిమ బెంగాల్ (%ఔవర్ దీవఅస్త్రుశ్రీ చీవఌం%)ను భాగం చేయాలని తమ ప్రభుత్వం చాలా కాలంగా డిమాండ్ చేస్తోందన్నారు. తమ ఒత్తిడితో ఈ నెల 16న కేంద్రం ఓ సమావేశాన్ని ఏర్పాటు చేసిందని, దీనికి రాష్ట్ర అధికారులు హాజరవుతారని వెల్లడించారు. ఇటీవల పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్, జల్‌పాయిగుడీ తదితర ప్రాంతాల్లో వర్షాలు బీభత్సం సృష్టించాయి. భారీ స్థాయిలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనల్లో దాదాపు 32 మంది మృతి చెందారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. నేపాల్, భూటాన్‌లోనూ ఎడతెరిపిలేని వర్షాలతో నష్టం వాటిల్లింది. ఈ వరదలు, వాటి వల్ల జరిగిన విధ్వంసానికి మానవ తప్పిదమే కారణమని దీదీ ఇటీవల ఆరోపించారు. వరద ప్రభావిత ప్రాంతాలను ఆమె సందర్శించడం ఇది రెండోసారి.



## యోగి ఆదిత్యనాథ్ చొరబాటుదారుడు..

# ఆయనను ఉత్తరాఖండ్‌కు పంపండి

**లక్నో:** సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) చీఫ్ అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను చొరబాటుదారుడని ఆరోపించారు. ఉత్తరాఖండ్ నుంచి వచ్చిన ఆయనను అక్కడకు పంపాలని అన్నారు. ఆదివారం రామ్ మనోహర్ లోహియా వర్ధంతి సందర్భంగా లక్నోలోని లోహియా పార్క్‌ను అఖిలేష్ యాదవ్ సందర్శించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. కొన్ని రాజకీయ పార్టీలు చొరబాటుదారులను ఓటు బ్యాంకుగా పరిగణిస్తున్నాయన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. కాగా, వలసదారులకు సంబంధించి బీజేపీ వద్ద నకిలీ గణాంకాలున్నాయని అఖిలేష్ యాదవ్ విమర్శించారు.



'కొందరు వ్యక్తులు వలసల గణాంకాలు ఇస్తున్నారు. మనకు కూడా యూపీలో చొరబాటుదారులు ఉన్నారు. ముఖ్యమంత్రి (ఆదిత్యనాథ్) ఉత్తరాఖండ్‌కు చెందినవారు. మేం ఆయనను ఉత్తరాఖండ్‌కు పంపాలనుకుంటున్నాం. బీజేపీలో చొరబాటుదారులు ఉన్నారా లేదా చెప్పండి మరి?' అని అన్నారు. మరోవైపు సీఎం యోగి ఆదిత్యనాథ్ బీజేపీ సభ్యుడు కాదని అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. 'ఆయన (ఆదిత్యనాథ్) చొరబాటుదారుడే కాదు. సైద్ధాంతిక కోణంలో కూడా చొరబాటుదారుడు. ఆయన బీజేపీ సభ్యుడు కాదు. మరొక (పార్టీ) సభ్యుడు. కాబట్టి, ఈ చొరబాటుదారులను ఎప్పుడు తొలగిస్తారు?' అని ప్రశ్నించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# ప్రపంచానికి మరింత మంది ట్రంప్‌లు కావాలి

ఇజ్రాయెల్ హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడంలో కీలక పాత్ర పోషించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు బెంజమిన్ నెతన్యాహు సర్కారు ఘనంగా కృతజ్ఞతలు తెలిపింది. ఇజ్రాయెల్ చట్టసభ కనేసేట్ ఆయనకు స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చింది. ప్రపంచానికి ట్రంప్ లాంటి వారు మరింత మంది కావాలని ఆకాంక్షించింది. వచ్చే ఏడాది ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి ప్రతిపాదిస్తామని తెలిపింది. ట్రంప్ సోమవారం ఇజ్రాయెల్‌లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో కలిసి జెరూసలెంలోని చట్టసభకు వెళ్లారు. అక్కడ ఇజ్రాయెల్ చట్టసభ్యులు అగ్రరాజ్య అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు. కాల్పులు ఒప్పందం చేసినందుకు గానూ.. రెండున్నర నిమిషాలు పాటు లేచి నిలబడి చప్పట్లతో కృతజ్ఞతలు తెలియజేశారు.



**శాంతి బహుమతికి ట్రంప్ పేరు..**

అనంతరం స్పీకర్ అమిర్ ఒహనా మాట్లాడుతూ.. బందీల విడుదలకు కృషి చేసిన ట్రంప్‌ను యూదు ప్రజలు వేల సంవత్సరాల పాటు గుర్తుంచుకుంటారని కొనియాడారు. శాంతి స్థాపన కోసం ఆయన చేస్తున్నంతగా ఎవరూ చేయడం లేదని అన్నారు. దృఢ సంకల్పం, ధైర్యం ఉన్న ట్రంప్ లాంటి నేతలు ప్రపంచానికి మరింతమంది కావాలని అభిప్రాయపడ్డారు. నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ కంటే అర్హులు ఇంకెవరూ లేరని తెలిపారు. వచ్చే ఏడాది నోబెల్ పురస్కారం కోసం అన్ని దేశాలు ట్రంప్ పేరు ప్రతిపాదించేలా తాము కృషి చేస్తామన్నారు.

**ప్రపంచాన్ని కదిలించిన వ్యక్తి ట్రంప్**

అనంతరం నెతన్యాహు ప్రసంగిస్తూ ట్రంప్‌పై ప్రశంసలు కురిపించారు. ప్రపంచాన్ని ఇంత వేగంగా, దృఢనిశ్చయంతో కదిలించిన ట్రంప్ లాంటి వ్యక్తిని ఇంతవరకూ చూడలేదన్నారు. యుద్ధం ముగిసేలా గాజా ఒప్పందం చేసిన ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. శాంతి స్థాపన కోసం తామూ కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. ట్రంప్ తప్పకుండా నోబెల్ శాంతి బహుమతి సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

**బహుమతిగా బంగారు పావురం**

అంతకుముందు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో ట్రంప్ కొంతసేపు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడికి నెతన్యాహు అపురూప కానుక ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి స్థాపన కోసం పాటుపడుతున్న ట్రంప్‌నకు బంగారు పావురాన్ని బహుమతిగా అందజేశారు. కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా హమాస్ తమ చెరలో ఉన్న బందీలను సోమవారం విడిచిపెట్టింది. ఇందుకు ప్రతిగా పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేసింది. ఇక, రెండో దశ కాల్పుల విరమణ చర్చల కోసం ఈజిప్టులో చర్చలు జరగనున్నాయి. ఇందుకు నెతన్యాహుకు ఆహ్వానం లభించగా.. ముందస్తు కార్యక్రమాల దృష్ట్యా ఆయన హాజరుకావట్లేదు. ఈ చర్చల్లో ట్రంప్ పాల్గొననున్నారు.

## బీహార్ ఎన్నికల వేళ సంచలనం..

## లాలూ, తేజస్వీకి బిగ్ షాక్

**ఢిల్లీ:** బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల వేళ ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఐఆర్‌సీటీసీ కుంభకోణం కేసుకు సంబంధించి బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆయన సతీమణీ రబ్రీ దేవి, తేజస్వీ యా దవ్‌లపై అభియోగాలు మోపాలని ఢిల్లీ కోర్టు సోమవారం ఆదేశించింది. అభియోగాలను నమోదు చేసింది. దీంతో కేసు విచారణ దశకు చేరుకుంది. ఈ స్కామ్‌లో లాలూ.. కుట్రకు పాల్పడ్డారని, తన పదవిని దుర్వినియోగం చేశారని కోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే ఈ కేసులో నిందితులపై అవినీతి, క్రిమినల్ కుట్ర, మోసం వంటి పలు అభియోగాలను ఖరారు చేశారు. కాగా, ఐఆర్‌సీటీసీ కేసులో లాలూ కుటుంబంపై సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది. పూరి, రాంచీ హోటల్స్ కాంట్రాక్టుల్లో అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపించింది. ఇదంతా లాలూ ప్రసాద్ యాదవ్ కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో జరిగిందని పేర్కొంది. 2017లో లాలూ కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసిన సీబీఐ, తాజాగా ఛార్జిషీట్ దాఖలు చేసింది. సీబీఐ ఆరోపణలతో ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఏకీభవించింది. అనంతరం, ఐఆర్‌సీటీసీ కేసులో అభియోగాలు నమోదు చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో లాలూ స్పందిస్తూ.. అభియోగాలు మోపినంత మాత్రాన దోషులం కాదు. విచారణను ఎదుర్కొంటామని వెల్లడించారు. కాగా, ఈ కేసు 2004 నుంచి 2009 వరకు లాలూ ప్రసాద్ యాదవ్ కేంద్ర రైల్వే మంత్రిగా ఉన్న కాలం నాటిది. రెండు ఐఆర్‌సీటీసీ హోటళ్ల నిర్వహణ కాంట్రాక్టులను సుజాత హోటల్స్ అనే ప్రైవేట్ కంపెనీకి ఇవ్వడంలో అక్రమాలు జరిగాయని దర్యాప్తు సంస్థ ఆరోపించింది. సీబీఐ చార్జిషీట్ ప్రకారం.. 2004-2014 మధ్య పూరి, రాంచీలోని బీఎన్‌ఆర్ హోటల్స్‌ను భారతీయ రైల్వేల నుంచి ఐఆర్‌సీటీసీకి బదిలీ చేయడంలో కుట్ర జరిగిందని, ప్రైవేట్ సంస్థలకు అనుకూలంగా నిబంధనలు మార్చినట్లు ఆరోపణలున్నాయి. ఈ హోటల్స్‌ను నిర్వహణ కోసం పాట్నాలో ఉన్న సుజాత హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు లీజుకు ఇచ్చారు. నిబంధనలు మార్చడం ద్వారా సుజాత హోటల్స్‌కు అనుకూలంగా టెండర్ ప్రక్రియను తారుమారు చేశారని సీబీఐ ఆరోపించింది. చార్జిషీట్‌లో ఐఆర్‌సీటీసీ గ్రూప్ మాజీ జనరల్ మేనేజర్లు వీకే అస్తానా, ఆర్‌కే గోయల్‌తో పాటు, సుజాత హోటల్స్ డైరెక్టర్లు, చాణక్య హోటల్ యజమానులు విజయ్ కొచ్చర్, వినయ్ కొచ్చర్‌ల పేర్లు కూడా ఉన్నాయి.

## రెండో జాబితా విడుదల చేసిన పీకే..

బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ జన్ సురాజ్ పార్టీ అధ్యక్షుడు, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఇవాళ మరో 65 మంది అభ్యర్థుల పేర్లతో రెండో జాబితాను విడుదల చేశారు. అయితే ఆయన ఏ స్థానం నుంచి పోటీ చేస్తారనే విషయంలో మాత్రం ఇంకా సస్పెన్స్ కొనసాగుతున్నది. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌పై బరిలో దిగనున్న రాఘోపూర్ నుంచి పోటీ చేస్తానని గతంలో పీకే ప్రకటించారు. అయితే ఇప్పటికే తన పార్టీ అభ్యర్థులతో రెండు జాబితాలు ప్రకటించిన ఆయన.. రాఘోపూర్ స్థానాన్ని మాత్రం ఇంకా ఏ జాబితాలో పెట్టలేదు. దాంతో ఆయన రాజకీయ వర్గాల్లో ఊహాగానాలకు తెరలేపారు. 'పీకే నిజంగా రాఘోపూర్ నుంచి బరిలో దిగుతారా..? లేదంటే అది ఆయన ఎన్నికల వ్యూహంలో భాగమా..? అని పలువురు చర్చించుకుంటున్నారు. జన్ సురాజ్ పార్టీ ఈరోజు 65 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను విడుదల చేసింది. సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇస్తూ, అన్ని వర్గాలకు అవకాశం కల్పించినట్లు పార్టీ వెల్లడించింది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు ఒకప్పుడు కంచుకోటగా ఉన్న హర్నాట్ స్థానం నుంచి కమలేశ్ పాశ్వాన్ అనే ఎస్సీ అభ్యర్థిని బరిలోకి దింపింది. ఈ సందర్భంగా పీకే మాట్లాడుతూ.. రెండో జాబితాతో కలిపి ఇప్పటివరకు మొత్తం 116 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లు తెలిపారు. తొలి జాబితాలో 51 మందిని, ఇప్పుడు 65 మందిని ప్రకటించామని, మిగిలిన స్థానాలకు త్వరలోనే అభ్యర్థులను ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు. బీహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈసారి అధికార ఎన్డీయే కూటమి, ప్రతిపక్ష ఇండియా కూటమి, జన్ సురాజ్ పార్టీ మధ్య త్రిముఖ పోరు జరిగే అవకాశం ఉంది.

## రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవద్దు



దిల్లీ: 'ఓట్ చోర్- గద్దీ ఛోడ్' అనే నినాదంతో 'ఓటర్ అధికార్ యాత్ర' లో ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భాజపా, ఎన్నికల సంఘంపై 'ఓటు చోరీ' వ్యాఖ్యలు చేశారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సిట్ విచారణ కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిల్‌ను విచారించేందుకు నిరాకరించింది. ఈ అంశంపై ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. తాను ఫిర్యాదు చేసినప్పటికీ ఎన్నికల సంఘం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని పిటిషనర్ అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేశారు. దీనిపై కోర్టు స్పందిస్తూ.. రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవద్దని.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని తేల్చి చెప్పింది.భాజపా, ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ విమర్శించారు. ప్రధానమంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు. కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఘాటు విమర్శలు చేశారు. త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదేవిధంగా ఓట్లు దొంగలించడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాలలో ఓట్లు చోరీ చేయడంలో ఎన్డీయే ప్రభుత్వం విజయవంతమైందని.. బిహార్‌లో మాత్రం భాజపా, ఈసీని ఒక్క ఓటు కూడా చోరీ చేయనివ్వబోమని వ్యాఖ్యానించారు. కాగా రాహుల్ చేసిన ఆరోపణలు భాజపా నేతలు, ఎన్నికల కమిషన్ అధికారులు ఖండించారు.

## మద్రాస్ హైకోర్టుకు మందలింపు..



**ఢిల్లీ:** కరూర్ తొక్కిసలాట ఘటనపై సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు అప్పగిస్తూ సోమవారం ఆదేశాలు జారీ చేసింది నిస్సందేహంగా.. న్యాయసమ్మతమైన, పక్షపాతరహిత విచారణ అనేది పౌరుల హక్కు అని ఈ సందర్భంగా ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ క్రమంలో గతంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను దేశ సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. కరూర్ తొక్కిసలాట ఘటనపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ టీవీకే పార్టీ వేసిన పిటిషన్‌ను విచారించిన సుప్రీం కోర్టు.. సీబీఐ విచారణకు ఆదేశించింది. అయితే ఈ విచారణను పర్యవేక్షించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో ఇద్దరు ఐపీఎస్‌ల ఈ కమిటీలో ఉంటారని పేర్కొంది. ఈ కమిటీకి సీబీఐ ఎప్పటికప్పుడు దర్యాప్తు నివేదికను అందించాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 27వ తేదీన కరూర్‌లో జరిగిన టీవీకే ర్యాలీలో తొక్కిసలాట జరిగి 41 మంది మృతి చెందారు. ఈ ఘటనపై తమిళనాడు ప్రభుత్వం తొలుత రిటైర్డ్ జడ్జి అరుణా జగదీశన్‌తో దర్యాప్తునకు ఆదేశించింది. ఈ కమిటీ మూడు నెలల్లో నివేదికను సమర్పించనుంది. అయితే ఈ కేసులో కుట్ర కోణం ఉందంటూ టీవీకే మొదటి నుంచి వాదిస్తోంది. ఈ క్రమంలో మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా ఊరట దక్కలేదు. దీంతో సుప్రీం కోర్టును ఆశ్రయించగా.. జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం సీబీఐ విచారణకు లైన్ క్లియర్ చేసింది. అదే సమయంలో.. మద్రాస్ హైకోర్టును సుప్రీం కోర్టు మందలించింది. తమిళనాడులో రాజకీయ పార్టీల ర్యాలీలు, సభల కోసం ఒక ప్రామాణిక విధానాన్ని రూపొందించాలనే అభ్యర్థనతో టీవీకే పిటిషన్ వేస్తే.. మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్(సింగిల్ బెంచ్) ఆ పార్టీ, ఆ పార్టీ అధినేత విజయ్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. దీనిని సుప్రీం కోర్టు ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది. అంతేకాదు.. విచారణ జరపకుండానే ఐపీఎస్ అధికారి అస్రా గార్గ్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(%వాఌ%) ఏర్పాటు చేయడం కూడా పిటిషన్ పరిధిని మించి వెళ్లడమేనని, పైగా డివిజనల్ బెంచ్‌లో ఉండగా సింగిల్ బెంచ్ అలాంటి ఆదేశాలు ఎలా ఇవ్వగలిగింది? అనే అభ్యంతరాలను సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం వ్యక్తం చేసింది.

సూర్య తెలుగు దినపత్రిక



# నా మీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏం ఉంది?

**ములుగు:** మేడారం అభివృద్ధి పనులను మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. మేడారం గద్దెల ప్రాంగణ పునర్నిర్మాణ పనులపై అధికారులతో సమీక్షించారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు. "మేడారం అభివృద్ధికి రూ. 212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించాం. నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలి. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటాం. కేవలం ప్రాంగణం అభివృద్ధి కోసమే రూ. 101 కోట్లు కేటాయించాం. ఎంత ఖర్చయినా సరే.. మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం" అని తెలిపారు.

ఇక ఇటీవల తనపై వచ్చిన విమర్శలపై కూడా మంత్రి పొంగులేటి స్పందించారు. "నేను ఏంటో అందరికీ తెలుసు. రూ. 70 కోట్ల కాంట్రాక్టు కోసం తాపత్రయపడే అవసరం లేదు. నాపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే



నమ్మబుద్ధి కావడం లేదు. నా మీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏం ఉంది. సీతక్క, సురేఖ ఇద్దరూ సమ్మక్క-సారక్కలాగ పనిచేస్తున్నారు" అని పొంగులేటి అన్నారు.

మంత్రులు తనమీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏమి ఉందని ప్రశ్నించారు. మంత్రులు సీతక్క కొండా సురేఖ ఇద్దరు మంత్రులు సమ్మక్క - సారక్కలాగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. భక్తుల భద్రత, రక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఆధునికీకరణ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. 90 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని తెలిపారు. మేడారం ఆలయ రాతి కట్టడాలకు కావల్సిన గ్రానైట్‌ని పొరుగు రాష్ట్రాల నుంచి తెప్పిస్తున్నామని వివరించారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. శాశ్వత ప్రతిపాదికన పనులు చేస్తున్నామని తెలిపారు. ఆదివాసీల ఆచార సంప్రదాయాలకు విఘాతం కలుగకుండా నిర్మాణాలు చేపట్టబోతున్నామని స్పష్టం చేశారు. గత మేడారం జాతరకు కోటిమంది భక్తులు హాజరయ్యారని తెలిపారు. ఈసారి మేడారం జాతరకు భక్తుల సంఖ్య డబుల్ అవుతోందని.. ఇందుకు అనుగుణంగా అంచనాలు వేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

తన శాఖలో, వరంగల్ జిల్లా రాజకీయాల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెత్తనం చేస్తున్నారని, ఆయన జోక్యం మితిమీరుతోందని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి శనివారం కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని మంత్రి పీఆర్ఓ మీడియాకు ఒక ప్రకటనలో తెలిపిన విషయం తెలిసిందే

# మారిపోనున్న హైదరాబాద్ రూపురేఖలు

**ఆరు నెలల్లో 922 కొత్త ప్రాజెక్టులు**

**హైదరాబాద్ :** మొన్నటి వరకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో రియల్ ఎస్టేట్ పూర్తిగా పడిపోయిందన్నారు.. కొత్త ప్రాజెక్టులు ఏవీ రాడం లేదన్నారు. ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పడిపోయిందని వెల్లడించారు. హైడ్రా కారణంగా విశ్వనగరం ఇమేజ్ డ్యామేజ్ అవుతోందని పేర్కొన్నారు. కానీ, కాస్త ఓపిక పట్టారు. దీంతో హైదరాబాద్ నగరం రియల్ ఎస్టేట్ రంగం మళ్లీ పుంజుకుంది. విక్రయాల రేటు స్వల్పంగా పెరిగినా, నిర్మాణ అనుమతుల సంఖ్య చూస్తే మార్కెట్‌పై భారీ నమ్మకం పెరుగుతోందని స్పష్టమవుతోంది. 2025 తొలి అర్ధభాగంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) మొత్తం 922 లేఅవుట్‌లు, ఆకాశహర్మాల ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేసింది. ఇదే వేగం కొనసాగితే, సంవత్సరం చివరి నాటికి అది 1,800కు పైగా చేరే అవకాశం ఉందని నగర ప్రణాళికా అధికారుల అంచనా. ఈ అప్రూవల్స్ ప్రధానంగా సమతుల్యంగా విస్తరిన ప్రాంతాలకు కేంద్రీకృతమవుతున్నాయి.

? ఐటీ కారిడార్ (గచ్చిబౌలి, నానకరాం గుడా, కోండాపూర్)
? శంషాబాద్, మెడ్చల్, శంకరపల్లి
? ఘట్‌కేసర్ వంటి పరిసర ప్రాంతాలు

హైదరాబాద్‌లో మెట్రో ఫేజ్?2, ఔటర్ రింగ్ రోడ్ అప్‌గ్రేడ్‌లు, రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణం వంటి పెద్ద ప్రాజెక్టులు రియల్ ఎస్టేట్ వేగాన్ని పెంచుతున్నాయి. వీటితో పాటు "ట్రిపుల్ ఆర్ ప్రాజెక్ట్"లు, కొత్త ఇండస్ట్రియల్ కారిడార్‌లు, ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలు కూడా రియల్ ఎస్టేట్ వృద్ధికి బలమైన నేపథ్యాన్ని అందిస్తున్నాయి. సమగ్ర ప్రణాళిక, వేగవంతమైన అనుమతులు, నిరంతర మౌలిక వసతుల విస్తరణతో హైదరాబాద్ ఇప్పుడు దక్షిణ భారతదేశంలో ప్రధాన రియల్ ఎస్టేట్ కేంద్రంగా మరింత స్థిరపడుతోంది. ప్రాజెక్టు అప్రూవల్స్ సంఖ్య ఈ నగరం భవిష్యత్ నగర మోడల్‌గా ఎదుగుతున్నదని సూచిస్తోంది. ప్రస్తుత అప్రూవల్స్ కేవలం నిర్మాణ దశకే పరిమితం కావడం లేదు.. ఇవి దీర్ఘకాల నగర విస్తరణకు మార్గం చూపిస్తున్నాయి. మధ్యతరగతి కొనుగోలుదారులకు సరసమైన ధరల్లో గృహాలు అందుబాటులో ఉంటే, రాబోయే కాలంలో డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

**ఉప్పల్ నుంచి మెహిదీపట్నం వరకు..**

విశ్వనగరంగా అభివృద్ధి చెందిన హైదరాబాద్‌ను నిత్య నూతనంగా ఉంచేందుకు ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు,



పెట్టుబడులను ఆకర్షించేందుకు పాలకులు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నగరంలో రద్దీ తగ్గింపుపై దృష్టిపెట్టింది. ఈ క్రమంలో ఫోర్త్ సిటీ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. మూసీ పునరుజ్జీవం కోసం ప్రణాళిక రూపొందించారు. తాజాగా నగరంలో పెరుగుతున్న వాహన రద్దీ, ప్రమాదాల నేపథ్యంలో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలోని ట్రిపుల్‌ఎటీ?హైదరాబాద్ సంస్థ రద్దీ కూడళ్లపై తాత్కాలిక, దీర్ఘకాలిక పరిష్కారాల కోసం అధ్యయనం ప్రారంభించింది. ఇప్పటికే 21 అత్యధిక ట్రాఫిక్ పాయింట్లను గుర్తించగా, మరిన్ని ప్రాంతాలను పరిశీలించి నివేదిక సమర్పించనుంది. ఈ ప్రాంతాల్లో స్కైవేలు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జ్‌లు నిర్మించేలా ప్రణాళిక రూపొందిస్తారు. ఉప్పల్ జంక్షన్‌లో ట్రాఫిక్‌ను తగ్గిస్తూ మెట్రో స్టేషన్‌తో అనుసంధానించబడిన ఫుట్‌వే ఇప్పటికే మంచి ఫలితాలు ఇస్తోంది. ప్రస్తుతం మెహిదీపట్నంలో స్కైవే పనులు కొనసాగుతున్నాయి. అలాగే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జేఎన్టీయూ జంక్షన్ వద్ద సర్వేలు ప్రారంభమయ్యాయి. త్వరలో మియాపూర్, ఐకియా, ఎల్బీనగర్, ఐటీ కారిడార్‌లోని 10?15 కీలక కూడళ్లలో కూడా స్కైవేలు అమలుకాబోతున్నాయి. నగరంలో రద్దీ ప్రాంతాల సంఖ్య అధికంగా ఉండగా, ప్రభుత్వ నిధులపై మాత్రమే ఆధారపడకూడదని హెచ్ఎండీఏ భావిస్తోంది. కొన్నిచోట్ల పీపీపీ విధానంలో నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టుల్లో మాల్స్, ఐటీ భవనాలు, మెట్రో స్టేషన్లతో నేరుగా కలుపుకునే మార్గాలు ఏర్పాటు చేయడం లక్ష్యం. ఇది పాదచారుల కదలిక సులభతరం చేయడంతో పాటు ట్రాఫిక్ ఒత్తిడిని గణనీయంగా తగ్గిస్తుంది. గత ఏడాది నగరంలో నమోదైన 1,032 పాదచారుల ప్రమాదాల్లో 400 మంది మృ చెందగా, 775 మంది గాయపడ్డారు. రోడ్డు ప్రమాదాల్లో 42 శాతం పాదచారులే ఉండటం ఈ ప్రాజెక్టులకు ప్రేరణగా మారింది. ప్రత్యేకంగా ఐటీ కారిడార్‌లో ఈ ఏడాది సెప్టెంబర్ వరకు జరిగిన ప్రమాదాల్లో 190 మంది పాదచారులు ప్రాణాలు కోల్పోవడం అధికారులు మేల్కొన్నారు. పొడవైన ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద రోడ్లు దాటే ప్రమాదం నుంచి బయటపడటానికి లిఫ్టులు, ఎస్కలేటర్లతో కూడిన ఆధునిక స్కైవేలు ప్రజలకు ఉపశమనం కలిగించనున్నాయి. పాదచారుల రవాణా భద్రతను కాపాడుతూ, స్మార్ట్ సిటీ లక్ష్యానికి చేరువ కాగలదన్న ఆశతో ఈ ప్రాజెక్టులు త్వరలో రూపుదిద్దుకోనున్నాయి.

# గేమ్ ఛేంజర్‌గా విజయవాడ రహదారి

**హైదరాబాద్ :** తెలంగాణ రాజధాని హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ వాణిజ్య కేంద్రం విజయవాడ మధ్య ప్రయాణ సమయం భారీగా తగ్గబోతోంది. 6-7 గంటల సమయాన్ని కేవలం 2 గంటల్లోనే చేరుకునేలా ఒక బృహత్తర ప్రాజెక్టు శరవేగంగా ముందుకు కదులుతోంది. రెండు నగరాల మధ్య కొత్త 6-లేన్ల హైవే నిర్మించడం ద్వారా రెండు నగరాల మధ్య దూరం కేవలం 2 రెండు గంటలకు తగ్గుతుందని భావిస్తున్నారు. సాధారణంగా ఈ రెండు నగరాల మధ్య ప్రయాణానికి దాదాపు 5 నుండి 6 గంటల సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో 235 కిలోమీటర్ల పొడవైన ఈ కొత్త మార్గం అందుబాటులోకి వస్తే, ఇది ఈ ప్రాంత కనెక్టివిటీకి ఒక గేమ్ ఛేంజర్ గా మారనుంది. ప్రస్తుతం విజయవాడ ? హైదరాబాద్ మధ్య ఔఊ 65 ఉంది. ఇది నాలుగు లేన్ల రహదారి. దీన్ని 6 లేన్లకు విస్తరించాలనే ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు దీనికి మోక్షం కలుగుతోంది. ఈ జాతీయ రహదారిని 6 లేన్లకు విస్తరించడంతో పాటు అత్యాధునిక సౌకర్యాలతో దీన్ని ప్రమాదరహితంగా తీర్చిదిద్దనున్నారు. 2 గంటల్లో ప్రయాణం సాధ్యమయ్యేలా యాక్సెస్ కంట్రోల్ ఎక్స్ ప్రెస్ హైవేని నిర్మిస్తారు. అంటే ఇరువైపులా కంచె వేసి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూస్తారు. తద్వారా గరిష్ట వేగం సాధ్యమవుతుంది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ నుంచి చౌటుప్పల్, నార్కట్ పల్లి, నకిరేకల్, సూర్యాపేట, కోదాడ, మునగాల, చిల్లకల్లు, నందిగామ, కంచికచర్ల, ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, విజయవాడ వరకూ ఈ రహదారి ఉంటుంది. సాధారణంగా రోడ్డు ప్రాజెక్టుల్లో ఎదురయ్యే జాప్యాలకు భిన్నంగా, ఈ మెగా ప్రాజెక్టు పనులు శరవేగంగా కదులుతున్నాయి. ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన టెండర్లను వచ్చే ఏడాది మార్చి నాటికి ఖరారు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. పనులు వేగంగా పూర్తి చేసి, రోడ్డును త్వరగా ప్రజలకు



అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ 6-లేన్ల హైవేను అత్యాధునిక ప్రమాణాలతో డిజైన్ చేస్తున్నారు. వాహనాలు సురక్షితంగా, సమర్థవంతంగా, గరిష్ట వేగంతో ప్రయాణించడానికి వీలుగా రోడ్డు నిర్మాణం జరగనుంది. తద్వారా వేగాన్ని పెంచినా, భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా చూసుకోవడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశాలలో ఒకటి. ఈ ప్రాజెక్టు పూర్తయితే, కేవలం ప్రయాణ సౌలభ్యాన్ని మాత్రమే కాక, ఈ రెండు ప్రాంతాలు కూడా అభివృద్ధిలో గణనీయంగా మెరుగుపడతాయని అంచనా వేస్తున్నారు. దూరం, సమయం తగ్గడం వల్ల రియల్ ఎస్టేట్ రంగం బాగా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. అంతేకాక ఈ రెండు నగరాలతో పాటు మార్గం వెంబడి పెట్టుబడులు కూడా పెద్దఎత్తున తరలి వస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. మొత్తం మీద, ఈ కొత్త 6-లేన్ల రహదారి రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వాణిజ్యం, ఆర్థిక వృద్ధి, ప్రజల ప్రయాణానికి మరింత సౌలభ్యం చేకూర్చనుంది. కీలకమైన మౌలిక సదుపాయాల మార్పుకు నాంది పలకనుంది.

## సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

-మొదటిపేజీ తరువాయి

తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు, వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలని చెప్పారు. ప్రతి హాస్టల్‌లో మౌలిక సదుపాయాలపై పూర్తి స్థాయి డేటాను సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్‌కు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని.. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలని, హాస్టళ్లను సమీపంలోని వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. అధికారులు తరచూ హాస్టళ్లను సందర్శించి ఆరోగ్య తనిఖీలు చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి ప్రతినెలా గ్రీన్ ఛానెల్‌లో నిధులు అందేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలని తెలిపారు. మౌలిక వసతులకు సంబంధించి ప్రతీ హాస్టల్‌లో పరిస్థితులపై పూర్తిస్థాయి డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని.. ఇందుకు అవసరమైన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు సీఎం. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలన్నారు. ఇందుకు సంబంధించి ఏరియలవారీగా హాస్టళ్లను సమీపంలో ఉన్న మెడికల్ కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌తో లింక్ చేయాలని ఆదేశించారు. తరచూ హాస్టళ్లను సందర్శించి హెల్త్ చెకప్స్ చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి.. ప్రతీ నెలా గ్రీన్ ఛానల్‌లో నిధులు అందించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కాగా.. వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు (సోమవారం) సమీక్ష నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## మీ సేవ ద్వారా కొత్త షెడ్యూల్ కులాల వర్గీకరణ అమలు

-మొదటిపేజీ తరువాయి

నంబర్ 9 (షెడ్యూల్ కులాల శాఖ, తేదీ 14%-04-%2025) ప్రకారం ఈ వర్గీకరణ వ్యవస్థను మీ సేవలో అమలు చేసినట్లు ఆయన తెలిపారు. "రిజర్వేషన్లను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా అమలు చేయడంలో ఈ చర్య కీలకమైన ముందడుగు," అని ఆయన అన్నారు.

ఈ మార్పులతో ప్రతి సంవత్సరం మీ సేవ ద్వారా షెడ్యూల్ కుల ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసే నాలుగు లక్షల మంది పౌరులు ప్రయోజనం పొందనున్నారని మంత్రి వెల్లడించారు. అంతేకాకుండా, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, బీసీ కుల ధ్రువపత్రాల పునర్ముద్రణ ( సదుపాయాన్ని కూడా ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. "పునర్ముద్రిత ధ్రువపత్రంలో ఆమోదించిన అధికారి, పునర్ముద్రణ తేదీ వివరాలు స్పష్టంగా ఉంటాయి. ఇది ప్రజలకు మరింత సౌలభ్యం కలిగించే డిజిటల్ చర్య," అని ఆయన వివరించారు. ప్రజా సేవల డిజిటల్ రూపాంతరంపై దృష్టి సారిస్తూ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, "మీ సేవను ప్రతి పౌరుడికి వేగవంతమైన, న్యాయమైన, ఖచ్చితమైన సేవలు అందించే వేదికగా మేము తీర్చిదిద్దుతున్నాం. ఈ చర్యలు తెలంగాణ ప్రభుత్వం సమానత్వం, సాంకేతిక సాధికారత పట్ల చూపిస్తున్న నిబద్ధతను ప్రతిబింబిస్తాయి," అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మీ సేవ కేంద్రాలు మరియు అధికారిక మీ సేవ వెబ్‌సైట్ ద్వారా ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు.

## భూముల ధరలకు రెక్కలు

-మొదటిపేజీ తరువాయి

100% నుంచి 400% వరకు కూడా చేరుకోవచ్చు. ఈ మార్పులు ఏప్రిల్ 1, 2026 నుంచి అమలులోకి వచ్చే అవకాశం ఉంది. దీని ద్వారా స్టాంప్, రిజిస్ట్రేషన్ విభాగం అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపాదనలు ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరి, ఆమోదం కోసం వేచి ఉన్నాయి. రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవడమే ఈ సవరణకు ముఖ్య కారణం. గత ఏడాది రిజిస్ట్రేషన్ ఆదాయం లక్ష్యాన్ని చేరుకోలేదు, కాబట్టి ఈ మార్పులతో రూ. 10 వేల కోట్లకు పైగా అదనపు నిధులు సమకూరవచ్చు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశాల్లో, భూమి సముపార్జన ధరలు, బ్యాంకు అంచనాలు, బహిరంగ వేలాల ఆధారంగా విలువలను నిర్ణయించాలని సూచించారు. ఇది రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, పారదర్శకతను పెంచుతుంది, దీని వల్ల దేశీయ, విదేశీ పెట్టుబడులు పెరగవచ్చుభూముల ధరల పెంపు సామాన్యులకు భారమవుతాయి, ముఖ్యంగా గాచిబౌలి, కొండాపూర్, మహేశ్వరం వంటి ప్రాంతాల్లో భూమి కొనుగోలు ఖరీదైనదవుతుంది. అయితే, ఇది మార్కెట్‌ను స్థిరపరుస్తుంది, తప్పుడు లావాదేవీలను అరికడుతుంది. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పూర్తికి సంబంధించి భూమి విలువలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇది పట్టణాభివృద్ధికి దోహదపడుతుంది. పెట్టుబడిదారులు ముందుగానే చర్యలు తీసుకుంటే లాభాలు పొందవచ్చు. కానీ చిన్న రైతులు, మధ్యతరగతి కుటుంబాలు ఒత్తిడిని ఎదుర్కోవచ్చు. గతంలో ఎన్నికలు, ఆర్థిక మందగమనం వల్ల ఆలస్యమైన ఈ ప్రక్రియ, ఇప్పుడు ఆర్థిక పునరుద్ధరణకు ఉపయోగపడుతుంది. అయితే, అధిక పెరుగుదల వల్ల రియల్ ఎస్టేట్ మందగించకుండా చూడాలి, దీని కోసం ప్రభుత్వం లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్‌లలో డిస్కౌంట్లు ఇవ్వవచ్చు.

## మద్యం టెండర్లు స్పందన కరువు

**హైదరాబాద్ :** తెలంగాణలో మద్యం దుకాణాల టెండర్లకు స్పందన కరువైంది. గతంలో వేల సంఖ్యలో అప్లికేషన్లు రాగా.. ఇప్పుడు వందలు కూడా దాటని పరిస్థితి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 2023లో 8 వేల 128 అప్లికేషన్లు రాగా.. ఈసారి ఇప్పటివరకు వచ్చింది 278 అప్లికేషన్స్ మాత్రమే. వనపర్తి జిల్లాలో 36 దుకాణాలకు 20 మంది మాత్రమే టెండర్ వేశారు. 25 దుకాణాలకు ఒక్కటంటే ఒక్క టెండర్ కూడా దాఖలు కాలేదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 287 షాపులకు గాను 315 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. గతేడాది ఇదే జిల్లాలో 10 వేల 734 మంది టెండర్ వేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 243 వైన్ షాపులకు ఇప్పటివరకు 411 దరఖాస్తులు వచ్చాయి. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి. మద్యం షాపులకు ఈ నెల 30తో గడువు ముగియనుండడంతో గత నెల 25న ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ నెల 18వరకు టెండర్లకు గడువు. ఈ నెల 23న మద్యం షాపులకు డ్రా తీయనున్నారు. అంటే.. టెండర్లకు కేవలం ఐదు రోజులే సమయం ఉంది. అయినప్పటికీ వ్యాపారులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. టెండర్లకు ఇంకా 3 రోజులే గడువు మిగిలి ఉండడంతో టెండర్ల సంఖ్య పెంచేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. మంచి రోజు, తిథిల పేరుతో ఎక్సైజ్ సిబ్బంది వాట్సప్ స్టేటస్‌లు పెడుతున్నారు. గతంలో టెండర్లు వేసిన వారికి ఫోన్లు చేసి టెండర్ల గురించి చెప్తున్నారు. లిక్కర్ టెండర్లకు ఆసక్తి చూపకపోవడానికి పలు కారణాలు ఉన్నాయని వ్యాపార వర్గాల్లో చర్చ జరుగుతోంది. టెండర్ ఫీజు గతంలో రెండు లక్షలు ఉండేది. ఇప్పుడు మూడు లక్షలకు పెంచడం ఒక కారణమైతే.. మద్యం షాపులకు ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించిన సమయంలోనే స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ షెడ్యూల్ విడుదల చేయడం మరో కారణం. ఇప్పుడు ఎన్నికలు పెండింగ్‌లో పడ్డాయి. కోడ్ తొలగిపోయింది. దీంతో దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# సంపాదకీయం

## బెదిరింపుల ట్రంప్‌కు అ‘శాంతి’

అగ్రదేశ అధినేత డొనాల్డ్ ట్రంప్‌ను పరాభవభారం వేధించింది. గర్వభంగమైనది. శ్వేతసౌధం నివ్వెరబోయింది. నోబెల్ శాంతి బహుమతి అర్హత గల మహిళనే వరించింది. వెనిజులా ఉక్కు మహిళ మరియా కొరినా మచాడో నోబెల్ శాంతి బహుమతి విజేతగా నిలిచింది. అగ్రదేశాధిపతినన్న అహంకారంతోనో, ప్రపంచాధిపత్యం చాటుకోవాలన్న ఆరాటంతోనో, దుగ్ధతోనో అదిరించి, బెదిరించి, విర్రవీగిన ట్రంప్‌ను నార్వేజియన్ నోబెల్ శాంతి కమిటీ నిరాకరించింది. ఎలాంటి ఒత్తిళ్ళకు తలొగ్గకుండా సముచిత నిర్ణయం తీసుకుని నోబెల్ కమిటీ ప్రశంసార్హత సాధించింది. నోబెల్ శాంతి బహుమతులతో అమెరికా ఖ్యాతిని పెంచిన థియోడోర్ రూజ్‌వెల్ట్, వుడ్రో విల్సన్, జిమ్మీ కార్టర్, బరాక్ ఒబామాల సరసన నిలబడాలని ఉవ్విళ్ళూరిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆశలపై నీళ్ళుచల్లి, వెనిజులా ప్రజాస్వామ్య హక్కులపై అలుపెరుగని పోరాటం సాగిస్తున్న ఆ దేశ ప్రతిపక్ష నాయకురాలు, పార్లమెంటు సభ్యురాలు, ప్రజాస్వామ్య ఉద్యమకారిణి మరియా కొరినా మచాడోకు 2025 సంవత్సరానికి నోబెల్ శాంతి పురస్కారం ప్రకటించడం హర్షదాయకం. వచ్చే డిసెంబర్ 10వ తేదీన నార్వే రాజధాని ఓస్లోలో మరియా కొరినాకు నోబెల్ శాంతి బహుమతి ప్రదానం చేయబోతున్నారు. 1.2 మిలియన్ డాలర్ల నోబెల్ శాంతి బహుమతి ప్రపంచంలో ఒక అరుదైన గౌరవం. ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడంతో వైట్ హౌస్ నిరాశతో ఇదొక రాజకీయ ప్రేరిత చర్యగా, శాంతిపై రాజకీయాలు సాధించిన విజయంగా పేర్కొనడం విడ్డూరం. వెనిజులాలో ప్రజాస్వామ్య ప్రభుత్వం కోసం, స్వేచ్ఛగా ఎన్నికలు జరగడం కోసం మారియా కొరినా మచాడో ప్రతిపక్షాలన్నింటినీ ఏకత్రాటి పైకి తెచ్చి ఉద్యమిస్తున్న క్రమంలో ఎన్నో ప్రమాదాలను ఎదుర్కొన్నారు. ప్రాణాలను సైతం పణంగా పెట్టడానికి వెనుకంజ వేయలేదు. న్యాయమైన హక్కుల కోసం, నియంతృత్వంపై ప్రజాస్వామ్యం విజయం సాధించాలనే ధ్యేయంతో ఉద్యమ నాయకురాలిగా, వెనిజులా సిఇ పార్లమెంటు సభ్యురాలిగా శాంతియుత పోరాటం చేస్తూ, మరియా కొరీనా ప్రజల ప్రశంసలందుకుంటూ, వెనిజులా చరిత్రను తిరగరాయడానికి తీవ్రమైన కృషి చేస్తున్నారు. వెనిజులా తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. ఆర్థిక అంతరాలు విపరీతంగా పెరిగిపోయాయి. కేవలం కొద్దిమంది చేతుల్లోనే సంపదంతా కేంద్రీకృతమైపోయింది. భారీ సంఖ్యలో ప్రజలు పేదరికం తట్టుకోలేక ఇతర దేశాలకు వలసపోతున్నారు. వెనిజులాలో ఇలాంటి అస్తవ్యస్తమైన పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో స్వేచ్ఛగా ఎన్నికలు జరగాలని, పారదర్శకమైన ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడాలని మరియా కొరినా అసమాన ధైర్యసాహసాలతో పోరాడుతున్నారు. ఇన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని నార్వేజియన్ నోబెల్ కమిటీ మరియా కొరినా మచాడోకు నోబెల్ శాంతి బహుమతి ప్రకటించడం జరిగింది. ప్రపంచంలో ఏడు యుద్ధాలను ఆపగలిగానని, ఇది తనకే సాధ్యమైనదని ట్రంప్ గొప్పగా చెప్పుకున్నారు. ఈజిప్టు- ఇథియోపియా, థాయ్‌లాండ్- కంబోడియా, భారత్- పాక్, ఇజ్రాయెల్ ఇరాన్, ఇజ్రాయిల్- పాలస్తీనా, రువాండా- కాంగో, అజర్ బైజాన్- ఆర్మీనియా తదితర యుద్ధాలను తానే ఆపానంటూ, త్వరలో రష్యా- ఉక్రెయిన్ మధ్య కూడా యుద్ధం ఆగుతుందని ప్రకటిస్తూ, నోబెల్ శాంతి బహుమతి ప్రకటించడానికి ముందు ఇజ్రాయెల్, హమాస్‌ల శాంతి ఒప్పందం కుదిర్చి నోబెల్ కమిటీ దృష్టిలో పడడానికి ట్రంప్ విశ్వప్రయత్నం చేసారు. తుదకు ట్రంప్ ప్రయత్నాలన్నీ విఫలమైనాయి. నోబెల్ శాంతి బహుమతి చేజారిపోయింది. భారత్ వంటి దేశాలను టారిఫ్‌ల మోతతో, వీసాల భారంతో పీల్చిపిప్పి చేస్తూ తాను ఏడు యుద్ధాలను ఆపానని విర్రవీగుతూ, అహంతో రెచ్చిపోతూ, తనకే నోబెల్ శాంతి బహుమతి రావాలని వాంఛించిన ట్రంప్ చివరకు నోబెల్ శాంతి బహుమతి సాధనలో విఫలం కావడం ఒక గుణపాఠం. బెదిరించి నోబెల్ శాంతి బహుమతి సంపాదించాలనుకోవడం మూర్ఖత్వం. ట్రంప్‌లో శాంతి కాముకత్వం ఏకోశాన కనబడదు. రాజనీతిజ్ఞత మచ్చుకైనా కానరాదు. గాజాను విహార కేంద్రం గా మార్చాలని ప్రయత్నించడం, ఉక్రెయిన్‌లో రేర్‌ఎర్త్ మినరల్స్ కాజేయడానికి ఒప్పందం కుదుర్చుకోవడం, అమాయకుల రుధిరంతో మారణహోమం చేస్తున్న పాక్‌తో అంటకాగడం శాంతికి సంకేతమా? రష్యా నుండి చమురు కొనుగోలు చేయవద్దని భారత్‌ను బెదిరించడం, ప్రతీకార సుంకాలు విధించడం రాజనీతిజ్ఞుడి లక్షణమా? గ్రీన్‌లాండ్‌ను వశపరచుకోవడానికి యత్నించడం, పనామా కాలువ తనదేనంటూ హుంకరించడం, కెనడాను అమెరికాలో విలీనం చేయాలని కోరడం ప్రపంచ శాంతికి సూచనా? విఘాతమా? ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తున్న పాక్, ఇజ్రాయెల్ వంటి దేశాలు నోబెల్ శాంతి బహుమతి కోసం ట్రంప్‌ను సమర్థించడం విడ్డూరం. నోబెల్ శాంతి బహుమతి తతంగం ముగిసింది. కాబట్టి ఇప్పుడు ట్రంప్ ధోరణి ఎలా ఉంటుందో వేచిచూడాలి. అఫ్ఘనిస్తాన్- పాక్‌ల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఏర్పడింది. అఫ్ఘనిస్తాన్ జోలికొస్తే పాక్‌తో పాటు అమెరికాకు కూడా బుద్ధి చెపుతామంటూ అఫ్ఘన్ హెచ్చరిక జారీ చేసింది. బెలూచిస్తాన్, సింధ్, అజాద్ కశ్మీర్ లు పాక్ నుండి విడిపోవడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ వైఖరి పాక్‌కు అనుకూలంగా ఉంటుందా? లేదా భారత్‌పై కోపంతో పాక్ పక్షాన నిలబడి యుద్ధాగ్నికి ఆజ్యం పోస్తుందా? అనే ప్రశ్నలకు త్వరలోనే సమాధానం దొరుకుతుంది. ఇకనైనా ట్రంప్ తన ధోరణి మార్చుకోవాలి. ప్రపంచ శాంతికి చిత్తశుద్ధితో పని చేసి వచ్చే ఏడాది నోబెబ్ శాంతి బహుమతి కోసం ప్రయత్నించడం సర్వోత్తమం.


# రక్షణరంగ పరిశోధనలో ఆద్యుడు



సూరి భగవంతం (అక్టోబరు 14, 1909 – ఫిబ్రవరి 6, 1989) (వయసు 79) ప్రముఖ శాస్త్రవేత్త. దేశ రక్షణకు సంబంధించిన పరిశోధనల్లో ఆద్యుడు.ఆయన కృష్ణా జిల్లా ఆగిరిపల్లి గ్రామంలో అక్టోబరు 14, 1909 న జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం అనంతరం హైదరాబాదు నిజాం కళాశాలలో డిగ్రీ (బి.ఎస్సీ) చదువు పూర్తిచేసి, మద్రాసు యూనివర్సిటీ నుండి బి.ఎస్.సి (భౌతిక శాస్త్రము) డిగ్రీని ప్రథమ శ్రేణిలో ప్రథముడుగా అందు కున్నారు. ఈ సందర్భం గా అనేక పతకాలను అందుకున్న విద్యార్థిగా కలకత్తాలో సర్ సి.వి.రామన్ దగ్గర రీసెర్చ్ స్కాలర్ గా చేరారు. ఆయన తన మేథో సంపత్తితో, శాస్త్రీయ దృక్పథంతో, ఆలోచనా సరళితో, ప్రయోగ శీలతతో సి.వి.రామన్ అభిమానాన్ని చూరగొని ప్రియ శిష్యుడయ్యారు. అక్కడే మద్రాసు విశ్వ విద్యాలయం నుండి ఎం.ఎస్సీ. పట్టాను సంపాదించారు. ఆయన 1932లో ఆంధ్ర విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో అధ్యాపకుడుగా చేరారు. 1938లో ప్రొఫెసర్ గా పదోన్నతి పొందారు. బోధనా విధానంలో వీరిది చాలా సులభశైలి. స్పష్టమైన వ్యక్తీకరణ, విశేషమైన ఆలోచన, కచ్చితమైన అనువర్తన, సమగ్రమైన దృష్టి, అద్భుతమైన ప్రతిభలన్నీ కలగలిపి అయన బోధనా విధానాన్ని ఇతర శాఖల అధ్యాపకులు కూడా నేర్చుకునే వారని చెబుతారు. తమ 28 వ యేటనే యింతటి ఉన్నత పదవిని అదిష్టించటం విశేషం. దీనికి కొద్ది కాలం ముందే యూనివర్సిటీ ఆయనకు డి.ఎస్‌సి డిగ్రీ ప్రదానం చేసింది. ఆయన 1948 వరకు ఈ పదవిలోనే ఉన్నారు. భగవంతం 1941లో కళాశాల ప్రిన్సిపాల్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. స్వాతంత్ర్యోద్యమ సమయంలో తన పరిపాలనా కౌశలం చూపి కళాశాలను విజయ వంతంగా నడిపారు. 1948–49 మధ్య లండన్ లోని భారత రాయబారి వి.కె. కృష్ణమీనన్ కార్యాలయంలో వైజ్ఞానిక సలహాదారుగా పని చేశారు. చాలా ఐరోపా దేశాల్లో పర్యటించి వివిధ విజ్ఞాన విషయాల మీద ప్రసంగాలు చేశారు. 1949లో స్వదేశం తిరిగి వచ్చి ఉస్మానియా విశ్వ విద్యాలయంలో భౌతిక శాఖాధిపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. పరిశోధన వైపు దృష్టి కేంద్రికరించి 12 మంది డాక్టరేట్ లను తయారు చేశారు. తరువాత 1952లో విశ్వ విద్యాలయ ఉప కులపతిగా పదవిని చేపట్టారు. 1957లో డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఓ) సారథిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు ప్రొఫెసర్ సూరి భగవంతం బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్‌గాఉన్నారు. అక్కడ పని చేస్తుండగా కృష్ణ మీనన్ ఒత్తిడి మీద 1961లో రక్షణ శాఖ పరిశోధనా సంస్థకు అధిపతిగాను, తనకు వైజ్ఞానిక సలహాదారుగా చేరారు. ఆ సమయంలో ప్రొఫెసర్ భగవంతం రక్షణ అవసరాలను తీర్చడానికి అనువర్తిత పరిశోధన, అభివృద్ధి దిశలో డీఆర్డీఓ ను నైపుణ్యంగా నడిపించారు. సుమారు ఎనిమిది సంవత్సరాలు డిఆర్‌డిఓ హెడ్‌గా పనిచేశారు. అక్టోబర్ 1969 లో తన పదవి నుండి పదవీ విరమణ చేసే సమయానికి, సంస్థ అనేక రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించింది. 1962 చైనా–భారత్ యుద్ధం తర్వాత వై. బి. చవాన్ రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు ఆయన డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ (డి.ఆర్.డి.ఒ.) అధిపతిగా చేరి ఎంతో ప్రగతి సాధించారు. భారత దేశమంతా ఇరవైకి పైగా ప్రయోగ శాలలను ప్రారంభించి యుద్ధరంగానికి అవసరమైన క్షిపణులు, విమానాలు, ట్యాంకులు, రాడార్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలైన అనేక విషయాలలో విజయం సాధించారు. 1969లో పదవీ విరమణ చేశారు. ఆయన 300 పైగా పరిశోధన వ్యాసాలు ప్రచురించారు. ఇవి కాక గ్రూపు థియరీ, రామన్ ఎఫెక్ట్, క్రిస్టల్ సిమెట్రీ అండ్ ఫిజికల్ ప్రాపర్టీస్ అనే మూడు గ్రంథాలు రచించారు. 1961 జూలైలో కేంద్ర ప్రభుత్వ సర్వీస్ లో ప్రవేశించిన ప్రొఫెసర్ భగవంతం రక్షణ మంత్రికి సైంటిఫిక్ అడ్వయిజర్‌గా నియమితు లైనప్పటికీ, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డి.ఆర్.డి.ఓ) కు డైరక్టర్ జనరల్ గా కూడా వ్యవహరిం చారు. భూతలం మీద, సముద్ర జలాల మీద, గాలిలో దేశ పోరాట శక్తులను అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో బలోపేతం చేయటానికి డి.ఆర్.డి.ఓని ఒక సమర్థవంత మైన పనిముట్టుగా రూపొందిం చారు. శక్తివంతమైన అయుధంగా మలిచారు. ఆర్.డి.ఓను పటిష్ఠ పరచడంలో ఈయన చేసిన కృషి అసమానం. ఆర్గనైజేషన్ బ్రహ్మాండ మైన ఎదుగుదలను సాధించింది. అనేకానేక ల్యాబరేటరిలను, సుశిక్షితులను రూపొందించారు. రక్షణ శాఖ పరిశోధనలలో అనేక మంది శాస్త్రవేత్తలకు ప్రవేశం కల్పించి, వారి మేధస్సుకు పదును పెట్టారు. డి.ఆర్.డి.ఓకు నేతృత్వం వహించిన 9 సంవత్సరాల వ్యవధిలో మిస్సైల్స్, ఎయిర్ క్రాఫ్ట్, ఏరో ఇంజన్స్, కొంబాట్ వెహికల్స్ (ట్యాంకులు మొదలైనవి) ఎలక్ట్రానిక్ వార్ ఫేర్ సిస్టమ్స్, హై ఎక్స్‌ప్లోజివ్స్, అండర్ వాటర్ వెపన్స్ మొదలగు వాటిని అభివృద్ధి చేయటానికి ల్యాబరేటరీలను స్థాపించారు. ఆధునిక యుద్ధ తంత్ర సాంకేతిక నైపుణ్య రంగంలో ఉన్న ఉద్యోగులకు శిక్షణ ఇప్పించారు. వారికి అవసరమైన సౌకర్యాలను కల్పించారు. దేశ రక్షణ శాఖకు అద్వితీయమైన సేవలు అందిస్తూనే మరోపక్క అవాంఛనీయ పోకడలను గమనిస్తూనే ఉన్నారు. ఒకసారి నోబెల్ బహుమతి గ్రహీత, భారత మిత్రుడు ప్రొఫెసర్ పి.ఎం.ఎస్. బ్లాకెట్ ప్రధాని నెహ్రూకు ఒక సలహా యిచ్చారు. దేశ రక్షణ శాఖ అభివృద్ధి చెందడానికి దేశీయ ఉత్పత్తుల రూపకల్పనను మినహాయించి ప్రత్యామ్నాయంగా దిగుమతులు చేసుకోవలసినదని, రాడార్స్, మిస్సైల్స్, యుద్ధ ట్యాంకుల కోసం దిగుమతుల మీద ఆధారపడటం ఉత్తమమని సలహా యిచ్చారు. ఈ సలహాను పూర్తిగా నిర్లక్ష్య పరిచేలా చేసిన ప్రొఫెసర్ భగవంతం మన దేశం సర్వదా కృతజ్ఞతగా ఉండాలి. కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖకు శాస్త్ర సలహాదారునిగా విశేష కృషి చేసి, జాతీయ భావాలకు పరిపుష్టి కల్పించి అఖండ పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. భౌతిక శాస్త్ర రంగంలో మూడు ప్రామాణిక గ్రంథాలను, అనేక పరిశోధనా పత్రాలను వెలువ రించారు. రామన్ ఎఫెక్ట్ అంశం మీద వివిధ కోణాలలో అధ్యయనం చేశారు. పునః పరిశోధనలు జరిపారు. “మాలిక్యులర్ లాటిస్ వైబ్రేషన్” అంశం మీద గ్రూప్ థియరిటికల్ అప్లికేషన్స్, వాయువుల గూర్చి రామన్ ఎఫెక్ట్ కు సంబంధించిన పరిశోధనలు మీద సునిశిత కృషి జరిపారు. ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ, ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ లలో ఫెలోషిప్ మీద పరిశోధనలు నిర్వహించారు. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోషియేషన్ వారి భౌతిక శాస్త్ర విభాగానికి అధ్యక్షులుగా (1946) వ్యవహరించారు. “1961 లో క్రిస్టల్ సిమెట్రీ అండ్ ఫిజికల్ ప్రాపర్టీస్” అనే బృహత్తర గ్రంథ రచన చేసి అంతర్జాతీయ ఖ్యాతిని పొందారు. కమిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ద డెవలపింగ్ కంట్రీస్ అధ్యక్షులుగా సి.వి.రామన్ పరిశోధించిన రామన్ ఎఫెక్టు అంశం మీద ప్రామాణిక పరిశోధనలు చేసిన అద్వితీయ శాస్త్రవేత్తగా కీర్తి గడించారు. రామన్ ఎఫెక్ట్, క్రిష్టల్ స్ట్రక్చర్ మొదలగు అంశాల మీద అవిశ్రాంత పరిశోధనలు జరిపి గ్రంథ రచనలు చేశారు. ఆయన 300 పైగా పరిశోధనా పత్రాలను వెలువ రించారు. గ్రూప్ థీరీ, రామన్ ఎఫెక్టు అనే రెండు ఉత్తమ గ్రంథాలను కూడా చేశారు. ఇవి ప్రామాణిక గ్రంథాలుగా అంతర్జాతీయ ఖ్యాతిని పొంది, అనేక భాషలలోకి అనువదించటం జరిగింది. జాతీయ అంతర్జాతీయ ప్రతిష్ఠాత్మక సైంటిఫిక్, ప్రొఫెషనల్ సంస్థలు అనేకంలో ఆయన ఎలెక్టెడ్ ఫెలోగా ఉన్నారు. పలు యూనివర్సిటీలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. సి.వి. రామన్ అనుంగు శిష్యునిగా, దేశ రక్షణ శాఖను బలోపేతం చేసిన దేశభక్తునిగా పేరొందిన ప్రొఫెసర్ భగవంతం తన 80 వ యేట 1989, ఫిబ్రవరి 6 వ తేదీన మరణించారు.

# దృశ్య మాధ్యమాన్ని అస్త్రంగా మలిచిన వేదగిరి

వేదగిరి రాంబాబు గుంటూరు జిల్లా తెనాలి తాలూకా చుండూరులో 1952 అక్టోబరు 14న పూర్ణచంద్రరావు, భార్గవి దంపతులకు జన్మించాడు. అతని తండ్రి ఎక్సైజ్ శాఖలో ఉద్యోగిగా తన విద్యుక్త ధర్మాన్ని సక్రమంగా నిర్వహిస్తున్నందున రాష్ట్రంలో అనేక ప్రాంతాలకు బదిలీ పై వెళ్ళవలసి వచ్చింది. అలా రాంబాబు బాల్యం, చదువు అంతా వివిధ ప్రాంతాలలో కొనసాగింది. రాంబాబు నాటకాలలో గానీ, సినిమా ఛాన్సులకోసం ప్రయత్నించడం కానీ అతని తండ్రికి యిష్టముండేది కాదు. డిగ్రీ చదువుతున్నప్పుడే అతనిలో సాహిత్యం పట్ల క్రమంగా అభిరుచి పెరిగింది. సాహితీ కారునిగా అతనికి యర్రంశెట్టి సాయి రచనలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. ప్రముఖ రచయితలైన యర్రంశెట్టి సాయి, ఆదివిష్ణు, విహారిలను గురుతుల్యులుగా భావించాడు. 1974 సంవత్సరంలో డిగ్రీ ఫైనలియర్‌లో చదువు తుండగా ఆంధ్రపత్రిక దీపావళి కథల పోటీకి సరదాగా పంపిన తన తొలికథ ‘సముద్రం’ బహుమతి సాధించి పెట్టింది. ఇక అదే క్రమంలో అప్పటి ప్రముఖ వార పత్రికలైన యువ, జ్యోతి, స్వాతి, ఆంధ్రపత్రికలకు వరసగా కథలు పంపిస్తుండే వాడు. కొంతకాలం ఆలిండియా రేడియోలో అనౌన్సర్‌గా పనిచేశాడు. రాంబాబు కథానికలకు రేడియో ద్వారా మంచి ప్రాచుర్యం లభించింది. ఆయన ఫ్రీలన్స్ జర్నలిష్టుగా వివిధ దినపత్రికలకు అనేక వ్యాసాలను వ్రాసి పంపించే వాడు. కొంతకాలం ఆంధ్రభూమి వారపత్రి కలో సీనియర్ జర్నలిస్ట్‌గా చేశాడు. పల్లకి వారపత్రికకు సంపాదకుడిగా పనిచేశాడు. ఎక్కడ ఏ ఉద్యోగం చేసినా తనలోని రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తునే ఉన్నాడు. దూరదర్శన్ అందుబాటు లోకి వచ్చాక దృశ్య మాధ్యమాన్ని సామాజిక అస్త్రంగా మలిచి జనాలలో మార్పు తేవాలని ఆశించాడు. ఆ క్రమంలోనే ‘పాపం పసివాడు’ సీరియల్‌ను 52 వారాలపాటు నిరంతరాయంగా దూరదర్శన్‌లో రూపొం దించాడు. ఎన్నో కష్టనష్టాల కోర్చి దూరదర్శన్ టెలీ సీరియ ల్‌ను తన సొంత ఖర్చుతోనే భరించి తీర్చిదిద్దాడు.రాంబాబు తీసిన టెలిఫిల్మ్‌కు ఉత్తమ నిర్మాత, దర్శకునిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున బంగారు నంది అవార్డు దక్కింది. కృష్ణమోహన్ టైటిల్ సాంగ్ కు కూడా నంది అవార్డు వచ్చింది. తర్వాత ‘అడవి మనిషి’ సీరియల్‌కు రజిత నంది వచ్చింది. దూరదర్శన్‌లో శైలజా సుమన్, రమణీ సన్యాల్ వంటి వారితో కలిసి ఇన్‌హౌస్ సీరియల్ని చేశాడు. దాదాపు రెండు సంవత్సరాల పాటు ఎంతో కష్టపడి జైలు అధికారుల అనుమతి తీసుకుని రాష్ట్రంలోని పలు జైళ్లలో పరిస్థితుల ప్రభావం చేత ఖైదీలుగా శిక్ష అనుభవిస్తున్న ఖైదీల యథార్థ గాథలను తీసుకుని వాటినే తన కథా వస్తువులుగా చేసుకుని ‘జైలుగోడల మధ్య’ సీరియల్ ను రూపొందించాడు. అంతకు ముందే అది స్వాతి వారపత్రికలో దాదాపు 60–70 వారాల పాటు పాఠకులను అలరించింది. రాంబాబు రాసిన ‘జైలుగోడల మధ్య’ పుస్తక రూపంలో దాదాపు చాలా భాషల్లో ప్రచురితమైంది. బాలసాహిత్యం లోనూ బాలల కోసం ఆయన చేసిన కృషి అజరామరం. “ఇంద్ర ధనుస్సు” అనే బాలల తొలి వీడియో మేగజైన్‌కు తొలి ఎడిటర్‌గా పనిచేశాడు.తెలుగు కథానికలపై వాటిని చిన్నచూపు చూసే వారిపై ఆయన విమ ర్శనాస్త్రాలు సంధిస్తూ ఉండేవాడు. ఏనాటికైనా వాటికి కూడా జాతీయస్థాయి గుర్తింపు తేవాలని ఆయన ఉద్దేశం. గ్లోబల్ ఆసుపత్రి మీడియా ఇన్‌ఛార్జిగా పనిచేస్తూ తనవద్దకు సాయం కోసం వస్తే వాళ్లకు ఉదారంగా తనకు సాధ్యమైనంతలో వారికి తక్కువ ఖర్చుతోనే వైద్య సేవలు చేయిస్తూ ఇతోధిక సేవలందిస్తుండేవాడు. వంద కథానికల పూర్తి వివరాలతో ’తెలుగు కథానిక డాట్ కామ్’ కూడా ప్రారంభించాడు. 23 జిల్లాల కథానిక తీరుతెన్నులగూర్చి పోటీపెట్టి వ్యాసాల్ని సేకరించాడు. ఈ వ్యాస సంకలనాలను జయంతి సభలో ఆవిష్కరించాడు. అలాగే రచయితల చిరునామాలతో ఒక డైరెక్టరీని తీసుకొచ్చాడు.తప్పక చదవాల్సిన వంద కథానికలు అనే పేరుతో ఒక పుస్తకం వెలువరించారు. మహాకవి గురజాడ అప్పారావు 153వ జయంతి పురస్కరించుకుని సెప్టెంబర్ 21, 2015 న గురజాడ పురస్కారం అందజేసారు. ఆయన సుమారు రెండు వేలకు పైగా గురజాడకు సంబంధించిన కథలు, కథానికలు రచించారు. సముద్రం గ్రంథానికి తెలుగు విశ్వ విద్యాలయం ఉత్తమ కథానిక సంపుటి పురస్కారం, పాపం పసివాళ్ళు ధారావాహికం – రాష్ట్ర ప్రభుత్వ బంగారు నంది, అడవి మనిషి – టెలిఫిల్మ్ – రజత నంది, ఆకాశవాణిలో జింగిల్స్ కు ప్రసార భారతి పురస్కారం, రాష్ట్ర ప్రభుత్వం నుండి గురజాడ స్మారక పురస్కారం, గిడుగు పురస్కారం, కొండేపూడి శ్రీనివాసరావు సాహితీ సత్కారం అందుకున్నారు. 2018ఆగస్టు 28న రాంబాబు ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.



# తుల్జాభవాని మాతను దర్శించుకున్న కాంగ్రెస్ నేత మిత్రకృష్ణ





**మిత్ర కృష్ణ చేతుల మీదిగా అమ్మవారికి పట్టుచీర, వడి బియ్యం..**

**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్13(సూర్యరేఖ)**కార్వాన్ దర్బారమైసమ్మతల్లిని కార్వాన్ నివాసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ (మిత్రకృష్ణ) పార్టీ శ్రేణులు,అభిమానులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అమ్మవారికి పట్టుచీర సమర్పించి,వడి బియ్యం సమర్పించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మహారాష్ట్రలోని తులజాపూర్ ప్రాంతంలో కొలువుదీరిన తులజా భవాని మాతకు పట్టుచీర,వడి బియ్యం సమర్పించి దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా మిత్రకృష్ణ మాట్లాడుతూ..భక్తి శ్రద్ధలతో పూజించి,నమ్మిన వారికీ కొంగు బంగారమై భక్తుల కోరిన కోరికలు తీర్చే తులజాపూర్ లో కొలువుదీరిన తులజా భవాని మాతను ప్రతి సంవత్సరం దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో యువనాయకులు మిత్ర అభిషేక్ కాంగ్రెస్ నాయకులు భక్తులు పరమేశ్వరి సింగ్ తూముకుంట అరుణ్ కుమార్ టీనా సింగ్ రవి పరమేష్ మోహన్ బొమ్మ రాజా కృష్ణ మూర్తి బిక్షపతి విక్కీ పూజారి చిరు రాజ్ విజయ్ హరి తదితరులు భారీ సంఖ్యలో బయలుదేరారు.

## ప్రజావాణికి 21 ఫిర్యాదులు..



**నారాయణపేట,అక్టోబర్13(సూర్యరేఖ)**ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రజావాణి హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 21 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా,ఫిర్యాదులను పెండింగ్ లో పెట్ట కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్,కలెక్టరేట్ ఏవో జయసుధ,వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు. ప్న, పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలలో నారాయణపేట జిల్లా విద్యార్థుల ప్రతిభ..



**నారాయణపేట,అక్టోబర్13(సూర్యరేఖ)**అక్టోబర్ 12వ తేదీన రంగారెడ్డి జిల్లా షాద్నగర్ లో కిహొన్ షోతోకన్ కరాటే అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మొదటి జాతీయస్థాయి కరాటే కుంపు పోటీలో నారాయణపేట జిల్లా విద్యార్థులు పాల్గొని వివిధ రంగాల్లో చక్కని ప్రతిభ కనబరిచి బంగారు,వెండి,పథకాలు సాధించడం జరిగింది అండర్13 ఇయర్స్ బాలుర ఫైట్ విభాగంలో నందు మొదటి స్థానంలో అండర్11 ఇయర్స్ ఫైట్ బాలుర విభాగంలో రేహాన్ అండర్12 ఇయర్స్ బాలుర ఫైట్ విభాగంలో కార్తీక్ మొదటి స్థానంలో అండర్ 16 ఇయర్స్ బాలుర ఫైట్ విభాగంలో నరేష్ మూడవ స్థానంలో గెలుపు పొందినారని డ్రాగన్ షోతో కరాటేడు స్పోర్ట్స్ టోర్నమెంట్ ఇంచార్జి మహమ్మద్ సలీం తెలిపారు.గెలుపు పొందిన విద్యార్థులను కరాటే వ్యవస్థాపకులు షిహన్ సాలంబిన్,ఉమర్,వైస్ ప్రెసిడెంట్ కే.అంజన్ ప్రసాద్,మాస్టర్ చీఫ్ ఎగ్జామినర్ అంబ్రెష్, మాస్టర్ పి.ఈ.టి రమణ,విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు. కరాటే కోచ్ అన్ని శోక్ మహహభ్య కరాటే మాస్టర్లు అనిల్, ధర్మేంద్ర, తాయప్ప,శివ కుమార్ నవీన్ శ్రీనివాసులు తయ్యబ అక్షర సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం దిశగా సాగలేదు.?




**సోర్సింగ్ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ రాజమ్మద్**

**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్13(సూర్యరేఖ)** రాష్ట్రంలోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇప్పటికీ పలు దశల్లో పరిష్కారం కావాల్సి ఉందని ఔట్ సోర్సింగ్ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ రాజమ్మద్ ఓ ప్రకటలలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత రెండు సంవత్సరాలుగా ఉద్యోగులు ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమంలో పదేపదే పిర్యాదులు సమర్పించినా సంబంధిత శాఖల నుండి ఎలాంటి చర్యలు కనిపించక పోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది అన్నట్లుగా,ఉద్యోగుల సమస్యలు యథాతథంగా కొనసాగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రెండు లక్షలకుపైగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ భవిష్యత్తు పట్ల స్పష్టత కోరుతూ ప్రభుత్వాన్ని వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేశారు.ఉద్యోగులు ప్రస్తుతం తమ కుటుంబాలతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం హామీలకే పరిమితం కాకుండా ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం విధానాన్ని తక్షణం అమలు చేయాలని,ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి శాశ్వత నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగుల నియామ కాలు,జీతాలు ఇఎస్ఐ ఇపిఎఫ్ఓ వంటి సంక్షేమ చెల్లింపులు నేరుగా ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని ఇఎస్ఐ,ఇపిఎఫ్ఓ చట్టబద్ధంగా మానడేటరీ ఉద్యోగి వేతనం నుంచి 0.75శాతం ఇఎస్ఐ,12 శాతంపిఎఫ్ డెడక్షన్ విధించాలని కోరారు. విధినిర్వహణలో ఉద్యోగి ఆకస్మిక మరణంకు ఎక్స్-గ్రేషియా రూ.10లక్షలు,సహజ మరణంకు రూ.5 లక్షలుగా పెంచి ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని రాజమ్మద్ తెలిపారు.

## రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం

**ప్రతి రక్తదాతకు హెల్మెట్..**

**జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో మెగా రక్తదాన శిబిరం..**




**కామారెడ్డి,అక్టోబర్13(సూర్యరేఖ)** తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు కావలసిన రక్త నిల్వలు లేకపోవడంతో ప్రాణాలను అరచేత పట్టుకుని జీవిస్తున్నారని,వారి ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశంతో జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఈ నెల18వ తేదీ శనివారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉదయం 10 గంటల నుండి ఈ శిబిరం ప్రారంభమవుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహా అధ్యక్షులు జమీల్ హైమద్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రక్తదానం చేస్తున్న ప్రతి రక్తదాతకు హెల్మెట్ ను దాతల సహకారంతో అందజేయడం జరుగుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది చిన్నారులు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని,వారి ప్రాణాలను కాపాడాలంటే ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం వారి జీవితాంతం అవసరం ఉంటుందని తెలిపారు.దానికోసమే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని, దీనికి సహకరిస్తున్న గడ్డం మల్లేష్ కు,పోలీస్ శాఖకు,దాతలకు కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ శిబిరంలో ఎక్కువ సంఖ్యలో రక్తదాతలు పాల్గొని చిన్నారుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛంద సంస్థలు యువజన సంఘాలు రక్తదాన శిబిరాల ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని కోరారు.ఈ సమావేశంలో కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ ఉపాధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,గంప ప్రసాద్ పర్ష వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక..




**బెల్లంపల్లి,సెప్టెంబర్13 (సూర్యరేఖ)** హైదరాబాద్ కోఠిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం జరిగిన సమావేశంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ)నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు మంచిర్యాల జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు పైడిమల్ల నర్సింగ్ తెలిపారు.ఈ ఎన్నికలను టీసీఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ నేతృత్వంలో నిర్వహించారు.నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ పార్లమెంట్ సభ్యులు బి.బి. పాటిల్,ప్రధాన కార్యదర్శిగా ధరం గురువారెడ్డి, ఉపాధ్యక్షుడిగా డాక్టర్ ప్రేమ్ చందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నుంచి టీసీఏ అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్,కార్యదర్శి అల్లం వెంకటేశ్వర్లు సంయుక్త కార్యదర్శి మడే రాజేష్,కోఆర్డినేటర్ జాడి శేఖర్,కోచ్ అల్లం గౌతమ్ పాల్గొని నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులను అభినందించారు.

## న్యాయస్థానం తీర్పును అధికారులు అమలుచేయాలి..



**శంషాబాద్,అక్టోబర్13(సూర్యరేఖ)**న్యాయస్థానం ఇచ్చిన తీర్పును గౌరవించి తమ భూముల్లో కబ్జాలో ఉన్న వ్యక్తులను రెవిన్యూ, పోలీసు అధికారులు వెంటనే ఖాళీ చేయించాలని కొత్వాల్గూడ వాసులు గుంటి బాలయ్య,గుంటి రాము,గుంటి ఫిలిప్పిన్ డిమాండ్ చేశారు. బాధితులు శంషాబాద్ పట్టణంలో విలేకరులతో మాట్లాడారు..తమ పూర్వికులైన గుంటి బాలయ్యకు 1975 కొత్వాలూడ సర్వేనంబరు 158,159లో మొత్తం 8.32 ఎకరాల భూమి ఉందన్నారు.పక్కనే ఉన్న కావేటి బాలయ్య సర్వేనంబరు167లో 6 ఎకరాల భూమి ఉదన్నారు.కావేటి బాలయ్య వారసులు అక్రమంగా తమ భూమిని1.2ఎకరాలు నగరంలోని ఓ బడా వ్యక్తికి అమ్మారు.దీనిపై హైకోర్టులో ఇరువైపు ఉన్న అంశాలను పరిశీలించిన న్యాయస్థానం తమ ప్రత్యర్థులు వేసిన రిట్పిటిషన్ ను కొట్టివేసిందన్నారు.కోర్టు తీర్పు వెలువడి నెలరోజులు కావస్తున్నా అక్రమార్కులు భూమిని ఖాళీ చేయడంలేదన్నారు.పోలీసులు,రెవిన్యూ శాఖ అధికారులు తమ గోడు విన్నవించుకున్నా ఇంతవరకు సానుకూలంగా స్పందించడం లేదన్నారు. పేదలమైన తమకు అధికారులు పక్షపాతం లేకుండా న్యాయం చేయాలని కోరారు.

## మీరు ఏ పార్టీలో ఉన్నా ఓటు మాత్రం బీజేపీకి వేయండి..

**గుర్రం శివశంకర్**



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్13(సూర్యరేఖ)** నా భారత దేశం,నా తెలంగాణ,నా హైదరాబాద్ అనుకునే భారతీయులు జూబ్లిహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరిగే ఉపఎన్నికల్లో వారు ఏపార్టీలో ఉన్నా భారతీయ జనతా పార్టీకి మాత్రమే ఓటు వేయాలని బిజెపి అనుబంధ ఓబీసీ మోర్చా జియాగూడ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రం శివశంకర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గుర్రం శివశంకర్ మాట్లాడుతూ...దేశ ప్రధాని నరేంద్రమోదీ దేశంలో కుల,మత, ప్రాంతాల భేద,భావాలు లేకుండా అభివృద్ధితో పాలనా కొనసాగిస్తూ సంక్షేమ పథకాలు అన్ని వర్గాల వారికీ అంధ జేస్తున్నాడని తెలుసుకొని బీజేపీకి ఓటు వేసి ప్రధానికి వెన్నుదన్నుగా నిలబడవలసి సమయమన్నారు.కాంగ్రెస్ పార్టీ,బీఆర్ఎస్ పార్టీల్లో ఉన్నవారందరూ రాజీనామా చేసి బీజేపీలో చేరాలని తాను అనడం లేదని,ఏ పార్టీలో ఉన్నవారు అదే పార్టీలో ఉండాలని,కానీ తమ తమ బిడ్డల భవిష్యత్తు కోసం ఓటు మాత్రం బీజేపీకి వేయాలని గుర్రం శివశంకర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఈనెల 17,18 తేదీలలో రామంతపూర్ ప్రభుత్వ హెూమియోపతి వైద్య కళాశాలలో హెూమియోపతి ఎక్స్పో 2005







కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.లింగరాజు

**ఉప్పల్,అక్టోబర్13(సూర్యరేఖ)** హైదరాబాద్ రామాంతపూర్ లోని జె.ఎస్.పి.ఎస్ ప్రభుత్వ హెూమియోపతి వైద్య కళాశాలలో ఈ నెల 17,18వ తేదీలలో హెూమియోపతి ఎక్స్పో-2025 కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ లింగరాజు పేర్కొన్నారు.సోమవారం కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్.శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఈ.కృష్ణమూర్తి,ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్. పార్థసారథి,లతో కలిసి హెూమియోపతి ఎక్స్పో- 2005 పూర్తి వివరాలను వెల్లడించారు. నేటి సమాజంలో ఎంబీబీఎస్ వైపే కాదు అంతకంటే అద్భుతంగా హెూమియోపతి వైద్యం ఉంటుందని ప్రిన్సిపాల్ లింగరాజు తెలియచేశారు.ఈ నెల 17, 18 తేదీలలో ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు నిర్వహించే హెూమియోపతి ఎక్స్పో లో హెూమియోపతి వల్ల ఎన్నో వ్యాధులకు ఉన్న అద్భుతమైన చికిత్స విషయాలు, హెూమియోపతి వైద్యం అభ్యసించడం వలన ప్రజలకు ఉపయోగాలు 9వ,10వ తరగతి విద్యార్థులు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు తెలియజేసేందుకే ఈ హెూమియోపతి ఎక్స్పో కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ లింగరాజు తెలిపారు. హెూమియోపతి కళాశాలలో ఫార్మసీలో వివిధ వనరుల నుండి మందులు ఎలా తయారు చేయబడతాయో ప్రత్యక్షంగా చూసే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఉచిత వైద్య శిబిరంలో వైద్యులచే ఉచిత వైద్య పరీక్షలు చికిత్స అందించడంతోపాటు బీపీ షుగర్ లెవెల్స్ పరిశీలించడంతో విలువైన ఆరోగ్య సలహాలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. హెచ్ఐవి అవగాహన పరిశోధన కేంద్రంలో జరుగుతున్న ముఖ్యమైన పరిశోధన గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు. తప్పకుండా ప్రజలు,విద్యార్థులు ఈనెల 17,18న జరిగే హెూమియోపతి ఎక్స్పో కార్యక్రమంలో పాల్గొని హెూమియోపతి వలన కలిగే లాభాలను, ఇక్కడ అందిస్తున్న వైద్య విషయాలను,ఇక్కడ జరుగుతున్న పరిశోధనలను తెలుసుకోవాలని ప్రినిపాల్ డాక్టర్ లింగరాజు తెలియచేశారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సమాచార హక్కు చట్టం-2005పై అవగాహన దినోత్సవం

**రాజేంద్రనగర్,అక్టోబర్13(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సోమవారం సమాచార హక్కు చట్టం-2005పై అవగాహన దినోత్సవం జరిగింది. వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్. విద్యాసాగర్ ఆన్ లైన్ విధానంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.దీనిలో విశ్వ విద్యాలయ అధికారులు కంప్ట్రోలర్ శ్రీనివాసరావు జాయింట్ రిజిస్ట్రార్ డి.శివాజి,వర్సిటీ పరిధిలోని కళాశాలల అసోసియేట్ డీన్స్,పరిశోధనా స్థానాల అధిపతులు అసోసియేట్ డైరక్టర్స్ ఆఫ్ రీసెర్చ్ కృషి విజ్ఞాన కేంద్రాల సమన్వయ కర్తలు పాల్గొన్నారు. సమాచార హక్కు చట్టం అమలు గురించి జి.ఇ.సి.హెచ్. రిజిస్ట్రార్ విద్యాసాగర్,కంప్ట్రోలర్ కె. శ్రీనివాసరావులు వివరించారు.సమాచార చట్టం అమలుపై రాష్ట్ర ప్రభుత్వం,రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిరంతరం




సమీక్ష చేస్తున్నాయని విద్యాసాగర్ తెలిపారు.ప్రతి అధికారి ఈ చట్టంపై పూర్తి అవగాహన కల్పించుకోవాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాన్ని వర్సిటీ పౌర సంబంధాల అధికారి డాక్టర్ వి.సుధాకర్,సహాయ పౌర సంబంధాల అధికారి టి.మార్ఫ్ బాబులు సమన్వయం చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలి



**కామారెడ్డి,అక్టోబర్13(సూర్యరేఖ)** 'ప్రజావాణి'లో వచ్చిన అన్ని దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూసి సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్ అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి'లో వివిధ ప్రాంతాల ప్రజల 90దరఖాస్తులను వారు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 90 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రవితేజ,కలెక్టరేట్ ఏవో,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమయానికి రాని డాక్టర్ నిలదీసిన స్థానికులు

దురుసుగా వ్యవహరించిన మెడికల్ ఆఫీసర్..

డాక్టర్లు సమయపాలన పాటించాలని సూచించిన ఆకారపు అరుణ్ పటేల్..




**ఉప్పల్,అక్టోబర్13(సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డినగర్ లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 10:30 వరకు హాస్పిటల్లో డాక్టర్ సమయానికి రాకపోవడంతో స్థానిక కాలనీ వాసి ప్రకాష్ మెడికల్ ఆఫీసర్ ను ప్రశ్నించారు. మెడికల్ ఆఫీసర్ దురుసుగా మాట్లాడడంతో చుట్టుపక్కల ఉన్న కాలనీవాసులు ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ కి విషయం తెలిపారు.వెంటనే అక్కడ ఉన్న డాక్టర్ సుధీర్ రెడ్డితో మాట్లాడారు.ఈ ఆస్పత్రికి చుట్టుపక్కల నిరుపేదలు వస్తారని డాక్టర్లు సమయపాలన పాటించాలని ఆయన డాక్టర్ కు విజ్ఞప్తి చేశారు.డాక్టర్స్ నెక్స్ట్ టైంరిపీట్ చేయమని అరుణ్ కి నచ్చజెప్పి అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో హాస్పిటల్ కి ఏ సహకారం కావాలన్నా ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డితో మాట్లాడి హాస్పిటల్ కి అవసరమైన వసతులతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేయిస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కిషోర్, సురేష్,కనకయ్య శ్రీను నాగేష్ శివ,రాజేష్ కాలనీవాసులు పాల్గొన్నారు

## తెలంగాణ కీర్తి పురస్కారంతో ఎం.డి ఉస్మాన్ సత్కారం..



**బెల్లంపల్లి,అక్టోబర్13(సూర్యరేఖ)**బెల్లంపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవాకర్త ఎం.డి ఉస్మాన్ కు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలంగాణ కీర్తి పురస్కార్ అవార్డును ప్రధానం చేశారు.గత కొన్ని నెలలుగా ఉస్మాన్ పాషా తన తాజ్ బాబా సేవా సమితి ఆధ్వర్యంలో పేదల సంక్షేమం,విద్యార్థులకు సహాయం,రక్తదాన శిబిరాలు ఆహార పంపిణీ వంటి పలు సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన చాంబర్లో ఉస్మాన్ను శాలువాతో సత్కరించి,తెలంగాణ కీర్తి పురస్కార్ ను అందజేశారు.ఈ సందర్భంగా ఉస్మాన్ పాషా తన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలిపారు.పట్టణ ప్రజలు,సామాజిక కార్యకర్తలు ఉస్మాన్ పాషాను అభినందిస్తూ అతని సేవా పథం మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

## బాల్య వివాహాలు లేని జిల్లాగా మార్చాలి..


జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట,అక్టోబర్13(సూర్యరేఖ)**నారాయణపేటను బాల్య వివాహాలు లేని జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు.బాల్య వివాహ ముక్త భారత్ లో యాక్సెస్ టూజస్టిస్,జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామ్యంతో మహిళాభివృద్ధి శిశుసంక్షేమశాఖ సమన్వయంతో విజన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రచార బోర్డులను కలెక్టర్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను,డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్ పాల్గొన్నారు.అనంతరం విజన్ ఎన్జీవో సమన్వయ కర్త రవికుమార్ మాట్లాడుతూ.. భారత దేశంలో 450 జిల్లాలో పనిచేస్తున్న 250కి పైగా ఎన్జిఓలు,ప్రభుత్వం తో పాటు ఇతరుల మద్దతుతో గత రెండేళ్లుగా దాదాపు 4 లక్షలు బాల్య వివాహాలు నిరోధించడంలో సహాయపడిందన్నారు.అలాగే గ్రామాలు పట్టణాలలో బాల్య వివాహాలు నిర్వహించ వద్దని పూజారులకు ఫాస్టర్,ఇమామ్లకు సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. నారాయణ పేట జిల్లా బాల్యవివాహ రహిత జిల్లాగా మార్చాలనే లక్ష్యంతో తమ సంస్థ పని చేస్తోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు అసోసియేట్ నరేష్,కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్స్ రమేష్,స్వప్న, పాల్గొన్నారు.

## నిజాంపేటలో బస్టాండ్ నిర్మాణ పనులు చేపట్టండి..

బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బజార్ రంజిత్ గౌడ్




**నిజాంపేట,అక్టోబర్13 (సూర్యరేఖ)** నిజాంపేటలో బస్టాండ్ లేక రామాయంపేట,సిద్దిపేట, మెదక్,వెళ్లే ప్రయాణికులు బస్సుల కోసం రోడ్లపై నిలబడే పరిస్థితి నెలకొంది.గ్రామంలో కొత్త బస్టాండ్ లో బస్టాండ్ నిర్మాణం కోసం కొరకు పిల్లర్లు వేసి వదిలిపెట్టారు.అలాగే పాత బస్టాండ్ లో ఆర్టీసీ అధికారులు ప్రహరీగోడ నిర్మించుకొని పట్టి స్థలాన్ని హద్దు బందు చేసుకోవడమే జరిగింది.కానీ పనులు మాత్రం ప్రారంభించలేదు. మండల కేంద్రంలో బస్టాండ్ కొరకు స్థలము ఉన్న బస్టాండ్ నిర్మాణం చేసేందుకు అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారో ప్రజలకు అంతు చిక్కని సమస్యగా మారింది. ప్రజలకు అందుబాటులో ఇబ్బందులు తలెత్తకుండా బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టాలి,అలాగే పాత బస్టాండ్ లో బస్టాండ్ స్థలం ఉన్నప్పటికీ ఉచిత బస్సు ప్రయాణం పేరిట మండల కేంద్రంలో ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపడం లేదు.ఆర్టీసీ అధికారులు తప్పకుండా బస్సులను ఆపేలా చర్యలు తీసుకోవాలి.

## రేషన్ కార్డుదారులు వెంటనే కేవైసీ పూర్తి చేయాలి..

**తహసిల్దార్ శ్రీనివాస్..**



**నిజాంపేట,అక్టోబర్13(సూర్యరేఖ)**మండలంలో నూతనంగా రేషన్ కార్డులు పొందిన కార్డుదారులు తక్షణమే తమ కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని మండల తాహాసిల్దార్ శ్రీనివాస్ సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ నెలలో కొత్తగా జారీ చేసిన ప్రతి రేషన్ కార్డుదారుని,రేషన్ డీలర్లు వ్యక్తిగతంగా సంప్రదించి కేవైసీ చేయించుకోని రేషన్ కార్డు లబ్ధిదారులు రేషన్ షాపులను తక్షణమే సంప్రదించి, ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన సూచించారు.

## ఘనపూర్ ప్రాజెక్టు వద్ద చేపల వేటకు వెళ్లి యువకుడు గల్లంతు..



**కొల్చారం,అక్టోబర్13 (సూర్యరేఖ)** ఘనపూర్ ఆనకట్ట దిగువ భాగంలో మంజీరా నదిలో చేపల వేటకు వెళ్లి నదిలో పడి యువకుడు గల్లంతైన సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. కొల్చారం పోలీసులు ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన బుడ్డెన్నోళ్ల సురేష్ (23)సోమవారం సాయంత్రం మంజీరా ప్రవాహం తగ్గడంతో ఆనకట్ట దిగువ భాగంలోని నది పాయలో చేపలు పట్టడానికి వెళ్ళాడు.అదుపుతప్పి నదిలో పడి గల్లంతయ్యాడు.వెంటనే సమాచారాన్ని స్థానిక జాలర్లు కొల్చారం పోలీసులకు అందించడంతో కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మొయినుద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పిలిపించి యువకుని ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## భూ,భారతి దరఖాస్తులను క్లియర్ చేయాలి..

**జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**



**నారాయణపేట,అక్టోబర్13(సూర్యరేఖ)** భూభారతి దరఖాస్తులు పెండింగ్ లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. సోమవారం సాయంత్రం జిల్లాకేంద్రం లోని ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించి భూభారతి దరఖాస్తులు నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ,సాదా బైనామా భారత్ మాల ఆక్విటెన్స్,నిషేధిత భూముల జాబితా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆర్డీఓ కార్యాలయంలో విధులు నిర్వహించే అధికారులు, ఉద్యోగులు,సిబ్బంది వివరాలను ఇవ్వాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామచందర్ నాయక్,ఆర్డీఓ కార్యాలయ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నార్ల పూర్ గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించిన డిఎల్పి ఓ.సురేష్ బాబు



**నిజాంపేట,అక్టోబర్13(సూర్యరేఖ)**మండల పరిధిలోని నార్లపూర్ గ్రామపంచాయతీలో సోమవారం రికార్డులను డిఎల్పిఓ సురేష్ బాబు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,నర్సరీలో చెట్ల మొక్కలకు సందర్శించి ప్రతి ఇంటి పరిసర ప్రాంతాల్లో చెట్ల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి స్రవంతి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాం వాటర్ పైపు లైన్ నిర్మాణం-పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి





**ఉప్పల్,అక్టోబర్13(సూర్యరేఖ)** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిధులు రాక,అభివృద్ధి పనులను చేయకపోవడంతో కాలనీలలో సమస్యలు పెరిగి పోయాయని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. మల్కాజ్‌గిరి ఎంపీగా,నేడు సీఎంగా ఉన్న రేవంత్‌రెడ్డి,ఉప్పల్ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని గుర్తు చేశారు.సమస్యల పరిష్కారం కోసం అహర్నిషలు కృషి చేసే ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరేమేశ్వర్ రెడ్డి సారధ్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా కావాల్సినన్ని నిధులను మంజూరు చేయిస్తున్నార న్నారు.ఉప్పల్ డివిజన్‌లోనూ అభివృద్ధి పనులు చకచకా వేగంగా జరుగుతున్నాయని కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్ హిల్స్ లో రూ.55 లక్షలతో స్ట్రాం వాటర్ పైపు లైన్,లక్ష్మీ నరసింహకాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.ఉప్పల్ లో రూ.27కోట్లతో నల్లచెరువు అభివృద్ధి సుందరీకరణ పనులు జరుగుతున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో డి.ఈ.వెన్నెలగౌడ్ ఏ.ఈ.రాజ్ కుమార్ కాలనీవాసులు దుర్గంనవీన్ యాదవ్ బాజా అబ్బయ్య గోవింద్ ఈగ ఆంజనేయులు ముదిరాజ్,సల్లా ప్రభాకర్ రెడ్డి పి.రామచందర్ మంగ సుధాకర్ యాదవ్,టి శ్రీనివాస్ రెడ్డి,అక్కు రవి,కుమార్ స్వామి మహేందర్ సంజయ్ హుస్సేన్, కుమార్ ఎన్.కిట్టు శేఖర్ రాములు బాజా అబ్బయ్య నర్సింహగౌడ్ ఊషయ్య రాజుచారి ఎం.అయిలయ్య బాబూరావు శ్రీనివాస్ సైధులు,కృష్ణ,రాజ్ కుమార్, చట్టి రామకృష్ణ రమేష్ రాములు సోమేష్ గుర్రం రమేష్ నరేందర్.ఎండి హర్షద మాజిద్ రవీందర్. కొమురయ్య కె.కుమార్,సిహెచ్ హరీష్ దయాకర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత నేత గుండా మల్లేష్ 5వ వర్ధంతి వేడుకలు






**సిపిఐ బెల్లంపల్లి పట్టణ సమితి నివాళులు..**

**బెల్లంపల్లి,అక్టోబర్13(సూర్యరేఖ)** బెల్లంపల్లిలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో దివంగత నేత గుండా మల్లేష్ 5వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జిల్లా కార్యదర్శి రాముడు లక్ష్మణ్ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ...గుండా మల్లేష్ సామాన్య రైతు కుటుంబంలో జన్మించి ప్రజల కోసం జీవితాంతం పోరాడిన ప్రజానాయకుడని అన్నారు.బడుగు, బలహీన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసి, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా సేవలందించారని పేర్కొన్నారు. భూమిలేని వారికి భూములు,ఇల్లు లేని వారికి ఇండ్లు కల్పించి అవినీతికి తావు లేకుండా నిస్వార్థంగా ప్రజా సేవలు చేసిన నాయకుడని గుర్తుచేశారు.అనంతరం మిట్టపల్లి వెంకట్ స్వామి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధనలో గుండా మల్లేష్ కీలకపాత్ర పోషించారని అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ గూటకపు ఎన్‌కౌంటర్లు జరిగినా అమరుల కుటుంబాలకు అంత్యక్రియలు పూర్తయ్యే వరకు అక్కడే నిలిచిన నిజమైన ప్రజానాయకుడని తెలిపారు.చిప్ప నరసయ్య మాట్లాడుతూ...గుండా మల్లేష్ లేని లోటు నేటి రాజకీయాల్లో స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ఆయన చూపిన మార్గంలో పార్టీ శ్రేణులు నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కామెర మల్లయ్య, బొంతల లక్ష్మీనారాయణ,గుండా సరోజ,బొల్లం సోని, కొంకుల రాజేష్,బొల్లం తిలక్,గుండా చంద్ర మాణిక్యం,డిఆర్ శ్రీధర్ రత్నం రాజం,మూల శంకర్, బండారి శంకర్ శనిగారపు రాజేంద్ర స్వామి దాస్, రత్నం ఐలయ్య ప్రభుదాస్,గుండా ప్రశాంత్,గుండా శంకర్,గోలేటి రాయలింగు కే.తిరుపతి బియ్యాల పద్మ,బూర్ల సమ్మయ్య లక్ష్మి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచారా హక్కుచట్టాన్ని పరిరక్షించుకుందాం

**డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాసి సంజీవ్**




**నిజాంపేట,అక్టోబర్13(సూర్యరేఖ)** సమాచార హక్కు చట్టం,2005 (ఆర్టిఐ)అనేది ప్రభుత్వ రంగ సంస్థల నుండి సమాచారం పొందడానికి పౌరులకు అధికారాన్నిచ్చే ఒక చట్టం ఈ చట్టం వచ్చి 20 సంవత్సరాలు పూర్తవుతున్న ఈ నెల 5 నుండి జరుగుతున్న వారోత్సవాలలో బాగంగా డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాసి సంజీవ్ సోమవారం నిజాంపేట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రచార యాత్రను ప్రారంభించరన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ కార్యకలాపాల లో పారదర్శకత జవాబుదారీతనాన్ని ప్రోత్స హిస్తూ అవినీతిని అరికట్టడానికి సహాయపడు తుందన్నారు. ఈ చట్టం ప్రకారం భారతీయ పౌరులు ప్రభుత్వ సంస్థల వద్ద ఉన్న సమాచా రాన్ని,రికార్డులను కోరవచ్చు. ఈ చట్టం వినియోగదారులకు సాధికారతను కల్పించి, ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేస్తుంద న్నారు.సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) ప్రకారం ప్రతి భారత పౌరుడు ప్రభుత్వ సంస్థల నుండి సమాచారాన్ని పొందే హక్కును కలిగి ఉంటాడ న్నారు.ఈ చట్టం ద్వారా ప్రభుత్వాల పనితీరులో బహిరంగత జవాబుదారీతనం పెరుగుతూ సమాచారం సులభంగా అందుబాటులో ఉండ టం వల్ల అవినీతిని అరికట్టడానికి ఈ చట్టం ఒక ముఖ్య సాధనమన్నారు. పౌరులు లిఖితపూర్వ కంగా సమాచారాన్ని కోరుతూ అభ్యర్థన చేయాల న్నారు. సాధారణంగా సమాచారాన్ని 30 రోజుల లోపు అందించాలి కొన్ని అత్యవసర సందర్భాల లో 48 గంటలలోపు అందించాలన్నారు. కేంద్రం లో సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ (సిఐసి), రాష్ట్రాలలో రాష్ట్ర సమాచార కమిషన్లు ఈచట్టాన్ని అమలు చేస్తాయన్నారు.సమాచార హక్కు చట్టాన్ని నిరుగార్చటానికి మరొక చట్టాన్ని తిసుకొచ్చి ప్రజల దగ్గరకు వస్తున్న సమాచారాన్ని దూరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రపన్నుతుంద న్నారు.ఈ కుట్రలకు వ్యతిరేకంగా పౌర సమాజం స్పందించి తిప్పికొట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజి రెడ్డి,ఏపీవో శ్రీనివాస్,వినయ్ కుమార్ తోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకై రోడ్డెక్కి ఉద్యమం

### బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ రహదారుల దిగ్బంధం..

### బిసి రిజర్వేషన్ వ్యతిరేకుల వైఖరిని ఎండగడుతూ ఆందోళన..

### ఈ నెల 18న రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయండి..

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం

**మందమర్రి,అక్టోబర్13(సూర్యరేఖ)** బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల జీవోను,ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సెగ పుట్టేలా ఉద్యమం ఉధృతం చేశారు.ఈ మేరకు బిసి రిజర్వేషన్ వ్యతిరేకుల వైఖరిని ఎండగడుతూ పట్టణంలోని ప్రధాన కోల్ బెల్ట్ రహదారిని దిగ్బంధించారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని సింగరేణి పాఠశాల ముందర గల ప్రధాన కోల్ బెల్ట్ రహదారిపై బైఠాయించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను నినదిస్తూ బీసీ సంక్షేమ సంఘం నాయకులు నిరసన తెలిపారు. అనంతరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిళ్ళ శ్రీనివాస్,పట్టణ యూత్ అధ్యక్షులు ముదారపు శేఖర్ లు మాట్లాడుతూ...రాష్ట్రంలో 57.6శాతం ఉన్న బీసీలకు 42 శాతం చట్టబద్ధంగా పెంచిన బీసీ రిజర్వేషన్లపై స్టే విధించడం బీసీ సమాజానికి తీవ్ర నిరాశ కలిగించిందని,ఉత్పత్తి,ఉత్పాదక కులాలుగా ఉన్న బీసీలను ఎన్నో ఏళ్లుగా అణిచివేస్తూన్నారని, పిడికెడు శాతం లేని వ్యతిరేకులు రిజర్వేషన్ ను





అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.బీసీ రిజర్వేషన్ల విషయానికి వస్తే ప్రతిసారి ఎందుకు అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు.బీసీల హక్కులను కాలరాస్తున్న అగ్రవర్ణాల కుట్రలు ఇకనైన మానుకుని, బీసీల హక్కుల కోసం పోరాడుతున్న వారికి చిత్తశుద్ధితో మద్దతు ఇవ్వాలని వారు కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాకుండా విద్య ఉద్యోగ,చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించినపుడే బీసీ రాజ్యాధికారం సాధ్యమవు తుందని,ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ ఆ బాధ్యతను తీసుకోకపోవడం బీసీలపై ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ హక్కుల కోసం ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని,బీసీ రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా చేపట్టిన ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలు,సంఘాలు మద్దతు తెలపాలని వారు కోరారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్ కోసం మరింత బలంగా ఉద్యమించే లక్ష్యంతో ఈ నెల18వ తారీఖున తలపెట్టిన బంద్ లో పార్టీలు,సంఘాలకు అతీతంగా పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు తడిగొప్పుల రవిరాజా,మడ్డి వేణుగోపాల్ గౌడ్ మహారాజుల సంపత్,ఎండి కలీం ఎం.శంకర్ జమల్పూరి సత్యనారాయణ యోగానందరావు యూత్ నాయకులు అరకటి రవీందర్ ముష్కే అఖిల్ శ్రావణ్ కుమార్,చీర్ల రాజు ఎండి వసీం పున్నం రాజు ఓమేశ్వర్ కళ్యాణ్ నవీన్ నెల్లి వీరయ్య బల్ల శంకర్ రమేష్ దయ్యాల సదయ్య జక్కుల రాజం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ లో ఫిట్నెస్ ఫస్ట్ జిమ్ ను ప్రారంభించిన డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్





**ఉప్పల్,అక్టోబర్13(సూర్యరేఖ)** రామంతపూర్ రామ్ శంకర్ నగర్ లో ఫిట్నెస్ ఫస్ట్ జిమ్,ను మహమ్మద్ ముస్తాక్,రాముయాదవ్ కలిసి ఏర్పాటు చేసుకున్న ఫిట్నెస్ ఫస్ట్ జిమ్ ను రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి తన చేతుల మీదుగా జిమ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ... వ్యాయామం వల్ల ఆరోగ్యాంగా ఉంటారని ఆరోగ్యం అన్ని సంపదల కంటే గొప్పదని ఆరోగ్యంగా ఉంటే మనిషి ఏదయినా సాధించగలరని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుమంత్ రఘువీర్ మాజహార్ కుమార్ నయీమ్, తోట శంకర్ బబ్లుగౌడ్,మహమ్మద్ చోటు బాయ్ షకీల్ మహమ్మద్ రిజ్వాన్ స్వామి సూరి సుధాకర్సుధాకర్ మధు సాయి గుప్తా ప్రసాద్ పాండు అక్రమ్,రియాజ్,బబ్బి జాను జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# కృషి,పట్టుదలతో ఏదైనా సాధ్యమే





డైరెక్టర్ (పిపి)కె.వెంకటేశ్వర్లు

**మందమర్రి,అక్టోబర్13(సూర్యరేఖ)** కృషి, పట్టుదలతో ఏదైనా సాధ్యమని,ప్రతీ విజయాన్ని ఉద్యోగులు,కార్మికులు అందరూ ప్రేరణగా తీసుకోవాలని డైరెక్టర్ (ప్లానింగ్, ప్రాజెక్ట్స్)కె. వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణతో కలిసి ఏరియా లోని కేకే ఉపరితల గనిని డైరెక్టర్ (పి,పి)కె. వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు స్థితిగతులపై అధికారుల నుండి వివరాలు తెలుసుకొని,అనంతరం పీవోబీ ప్లాంట్,వ్యూ పాయింట్‌ను సందర్శించి మైనింగ్ కార్యకలాపాలను పరిశీలించారు. అనంతరం కేకేఓసీపీకి చెందిన కన్వేయర్ ఆపరేటర్ దొమ్మటి రవీందర్ కుమారుడు దొమ్మటి ప్రవీణ్ కుమార్ ఎక్సైజ్ శాఖలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (గ్రూప్)పోస్టుకు ఎంపికైన సందర్భంగా డైరెక్టర్ ఆయనను సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కేకే ఓసి ప్రాజెక్ట్ అధికారి ఎం.మల్లయ్య,ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్.వెంకట వంశిధర్,మేనేజర్ కె.రామరాజు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ముత్యం ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు..



**కొల్చారం,అక్టోబర్13(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన ముత్యం ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కొల్చారం మండలం చెందిన వివిధ పార్టీల నాయకులకు అధికారులకు పాత్రికేయ మిత్రులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నానని ముత్యం ప్రవీణ్ కుమార్ తెలిపారు. అనంతరం ప్రజలంతా సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.జరగబోయే స్థానిక ఎన్నికల్లో కొల్చారం మండలం బీఆర్ఎస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవాలని ఆయన సూచించారు.ముత్యం ప్రవీణ్ కుమార్ కు, వారి కుటుంబ సభ్యులకు కొల్చారం మండలం చెందిన సీనియర్ నాయకులు కొల్చారం మండలం గౌడ సంఘం అధ్యక్షుడు గజిని వెంకట్ గౌడ్, ఉపాధ్యక్షుడు శేఖర్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి,పోత శెట్టిపల్లి తాజా మాజీ సర్పంచ్ నాగరాణి నర్సింలు,కొల్చారం మండలం చెందిన సీనియర్ నాయకులు పాల్గొని ముత్యం ప్రవీణ్ కుమార్ కుటుంబ సభ్యులకు,ప్రవీణ్ కుమార్ కు ప్రత్యేక జన్మదిన వేడుకలు తెలిపారు.

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య ..





**నిజాంపేట,అక్టోబర్13(సూర్యరేఖ)** ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది.ఈ స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిజాంపేటకు చెందిన విభూది జ్యోతి(35)ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి చీరతో ఉరి వేసుకోవడం జరిగింది.ఇది గమనించిన ఆమె భర్త నర్సింలు 108కు సమాచారం అందించి ప్రభుత్వ ఆసుపత్రి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చనిపోవడం జరిగింది.ఇట్టి సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించండి..

**బూత్ స్థాయి ఇన్చార్జ్ ల సమావేశంలో పాల్గొన్న కంది శ్రవణ్ కుమార్ రెడ్డి**



**ఉప్పల్,అక్టోబర్13(సూర్యరేఖ)** జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో భాగంగా మహబూబ్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి,ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్,మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి,ల అధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఎన్నికల బూత్ స్థాయి ఇంచార్జ్తో సమావేశం నిర్వహించడం జరిగింది. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ నిరంతరం పనిచేయాలని సమావేశంలో తీర్మానించారు.అందుకోసం అవసరమైన కార్యక్రమాల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగన్నారం విజయకుమార్,డివిజన్ ప్రధానకార్యదర్శి దేవాదాయ-ధర్మాదాయశాఖ డైరెక్టర్ ధర్మేంద్రనాయక్(ధర్మా),డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న,తదితరులు పాల్గొన్నారు.

## నేడు వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



**కొల్చారం,అక్టోబర్13 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని కొంగోడు నైన్ జలాల్పూర్ అంసాన్పల్లి వరిగుంతం గ్రామాలలో నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి మంగళవారం 11 గంటల సమయంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని కొల్చారం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లిగౌరీ శంకర్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



అత్తాపూర్ శ్రీమేథా జూనియర్ కళాశాలలో బ్రెయిన్ వేవ్-2025 ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు..





**రాజేంద్రనగర్,అక్టోబర్13 (సూర్యరేఖ)** విద్యార్థులు నైపుణ్యతతో కూడిన విద్యను అభ్యసిస్తు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అత్తాపూర్‌లోని శ్రీ మేథా జూనియర్ కళాశాల చైర్మన్ నాగ అయ్యన్న బాబు తెలిపారు. విద్యార్థుల్లోని సృజనాత్మతకను వెలికితీసేందుకు అత్తాపూర్‌లోని శ్రీమేథా కళాశాలలో సోమవారం బ్రెయిన్ వేవ్–2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ నాగ అయ్యన్నబాబు, ప్రిన్సిపల్ సుజాతలు పాల్గొన్నారు. వివిధ అంశాలపై విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలను తిలకించి వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బ్రెయిన్ వేవ్‌లో ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల విద్యార్థులు తరగతి గదిలో చదివిన విషయాలను ప్రాక్టికల్‌గా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. కామర్స్?,సైన్స్? విభాగంలో అన్ని విషయాల పట్ల అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు బ్రెయిన్ వేవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఉత్తమ విద్యాబుద్ధులతో పాటు ప్రాక్టికల్స్? నిర్వహించి నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నామన్నారు. బ్రెయిర్ వేవ్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో టీమ్ వర్క్? విధానం అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎంపిఎఫ్ పై సమీక్షా సమావేశం







భవిష్యనిధి,పెన్షన్ పేమెంట్ ఆర్డర్స్ పత్రాలను అందజేసిన సీఎం పిఎఫ్ రీజినల్ కమిషనర్

**మందమర్రి,అక్టోబర్13(సూర్యరేఖ)** సీఎంపిఎఫ్ పై నిర్వహించిన సమీక్షా సమావేశంలో భవిష్య నిధి (సీ.ఎం.పి.ఎ.ఫ్),నూతన పెన్షన్ స్కీంకు సంబంధించిన పెన్షన్ పేమెంట్ ఆర్డర్స్ రివైజ్డ్ (పి.పి.ఓ)పత్రాలను సీ.ఎం పి.ఎఫ్ రీజినల్ కమిషనర్–1హరి పచౌరి సింగరేణి అధికారులకు అందజేశారు.సోమవారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్ఓటు జిఎం. విజయ్ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీ.ఎంపి.ఎఫ్ రీజినల్ కమిషనర్–1 హరిపచౌరి మందమర్రి ఏరియా యూనియన్ నాయకులు అధికారులతో కొత్త పెన్షన్ స్కీం, ప్రావిడెంట్ ఫండ్, సీ.ఎం.పి. ఎ.ఫ్ (భవిష్యనిధి) తదితర అంశాల గురించి చర్చించారు. అనంతరం సీ.ఎం. పీ.ఎఫ్ అధికారులు రివైజ్డ్ పి.పి.ఓ (పెన్షన్ పేమెంట్ ఆర్డర్)పత్రాలను సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా రీజినల్ కమిషనర్ హరి పచౌరిని ఏఐటీయూసీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఇన్చార్జి పర్సనల్ మేనేజర్ ఆసిఫ్,కే.గోవర్ధన్ రీజినల్ కమిషనర్ 2,సీనియర్ పర్సనల్ అధికారి శంకర్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ,జిఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి.రమణ, రామకృష్ణాపూర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య,అన్ని గనుల సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

# కూలిపని ఇస్తామని తీసుకెళ్లి అత్యాచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

పిఓడబ్ల్యు,పిడిఎస్ యు,పివైఎల్




**నారాయణపేట,అక్టోబర్13(సూర్యరేఖ)**మెదక్ లో మహిళకు కూలిపని ఇస్తామని తీసుకెళ్లి అత్యాచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని (పి.ఓ.డబ్ల్యు) జిల్లా అధ్యక్షురాలు శారద,(పి.డి.ఎస్ యు)జిల్లా అధ్యక్షుడు ఎస్. సాయికుమార్,జిల్లా కార్యదర్శి అజయ్(పి.వై.ఎల్ ) జిల్లా నాయకులు కృష్ణ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ భగత్ సింగ్ నగర్,భగత్ సింగ్ భవన్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో వాళ్లు మాట్లాడుతూ...పొట్ట కూటికి కూలి పని వెతుక్కుంటున్న మహిళకు పని ఇస్తామని చెప్పి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి ఆమెను చిత్రహింసలు పెట్టి తీవ్రంగా గాయపరిచారు. అత్యాచారానికి పాల్పడడమే కాక,వివస్త్రను చేసి, అక్కడి ఓ చిన్న స్తంభానికి కట్టేసి పరార్ అయ్యారు. రాత్రంతా ఆనిర్మానుష్య ప్రదేశంలోనే ఉన్న ఆ మహిళను ఉదయాన్నే అటుగా వచ్చిన వారు గుర్తించడంతో ఈ దుర్మార్గమైన సంఘటన వెలుగు చూసింది.ప్రాణా పాయ స్థితిలో,ఆస్పత్రి పాలైన ఆమె చికిత్స పొందుతూ మరణించిన పరిస్థితి.బెంగాల్ లో మరో ఘోరం,ఒడిశాకు చెందిన ఒక వైద్య విద్యార్థిపై ఓ ప్రైవేటు వైద్య కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున విద్యార్థినిపై తన స్నేహితుడితో కలిసి భోజనానికి క్యాంపస్ బయటకు రాగా,ముగ్గురు గుర్తు తెలియని యువకులు వారి వద్దకు వస్తే..నమ్మి వచ్చిన స్నేహితుడే ఆమెను ఒంటరిగా వదిలివెళ్లడం సిగ్గుచేటు,దేశంలో వరుసగా మహిళలపై దాడులు అత్యాచారాలు జరిగితే ప్రభుత్వ పాలకులు ఎందుకు స్పందించరు. ఆడపిల్లలకు చట్టం ఉంది అనే పరాశన ఎందుకు కల్పించలేక పోతున్నారు. అమ్మాయిలను అత్యాచారాలకు వేధింపులకు గురిచేసే వెదవలను కఠినంగ శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పి.డి.ఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్,జిల్లా కోశాధికారి మహేష్ జిల్లా నాయకురాలు నందిని రాజు, అరవింద్ పరిసరం అభి నరసింహ అనూష నందిని, హారిక మనిషా పూజ కవిత తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఫ్లాగ్ డే-2025" సందర్భంగా విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు..

పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా




**మంచిర్యాల,అక్టోబర్13(సూర్యరేఖ)**పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాల స్మరణలో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం"పోలీస్ ఫ్లాగ్ డే" సందర్భంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీ నిర్వహించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు,ఇంగ్లీష్,ఉర్దూ భాషల్లో 6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28వ తారీఖులోగా సమర్పించాలని,ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని,అలాగే రామగుండం పోలీస్ కమీషనరేట్ స్థాయిలో 1, 2, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయని తెలిపారు. డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరనే అంశంపై వ్యాసరచన పోటీ ఉంటుందని తెలిపారు. పోటీలో పాల్గొనేందుకు లింక్‌పై క్లిక్ చేసి మీ పేరు,విద్యార్హత,ఇతర వివరాలు నమోదు చేయాలని,అలాగే వ్యాసాన్ని (500 పదాలకు మించకుండా) పేపర్‌పై రాసిన దానిని చిత్రం కానీ పీడీఎఫ్ ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేసి సబ్మిట్ చేయాలని సూచించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని సీపీ సూచించారు.

## ఎంసిపిఐ (యు)రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసులేటి వెంకటేష్ మానవత్వం చాటారు.



**బెల్లంపల్లి,అక్టోబర్13(సూర్యరేఖ)**బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో మంచిర్యాల పట్టణానికి చెందిన మంద వనజకు అత్యవసరంగా అవసరమైన ఓ నెగటివ్ తెల్ల రక్తకణాలను ఎంసిపిఐ (యు)రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసులేటి వెంకటేష్ స్వయంగా రక్తదానం చేశారు. సమయానికి ముందుకు వచ్చి మానవత్వాన్ని చాటిన వెంకటేష్ సేవాభావాన్ని వైద్యులు,వనజ కుటుంబ సభ్యులు అభినందించారు.

## మీ(ఈ)సేవ నిర్వాహుకులపై చర్యలు చేపట్టండి..

అఖిలపక్ష పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి..



**మందమర్రి,అక్టోబర్13(సూర్యరేఖ)** పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలోని మీ(ఈ) సేవా కేంద్రంలో పౌర సేవల నిమిత్తం వచ్చే ప్రజలను మీ సేవా కేంద్రం నిర్వాహుకులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారిపై తక్షణమే చర్యలు చేపట్టాలని పట్టణ అఖిలపక్ష పార్టీ నాయకులు,యువ నాయకులు, సోషల్ మీడియా వారియర్లు కలెక్టర్ ను కోరారు. ఈ మేరకు జిల్లాలోని నస్పూర్ లోని సమీకృత కార్యాలయాల సముదాయ భవన్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు,జిల్లా ఆర్డిఓలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ...పట్టణ ప్రాంత ప్రజలకు పౌర సేవల నిమిత్తం మీసేవ కేంద్రానికి వచ్చే విద్యార్థులు,యువకులు,వృద్ధులను అవహేళన చేస్తూ,ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తూ,ప్రజలకు తెలియని విషయాల గురించి సలహాలు సూచనలు ఇవ్వకపోగా,వారిని బెదిరిస్తూ,సమయపాలన పాటించకుండా మీసేవ కేంద్రం మేనేజర్ ఉపేందర్, ఇంచార్జ్ జనార్దన్ లు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,వీరిపై చర్యలు చేపట్టాలని కలెక్టర్ ను కోరామని తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సానుకూలంగా స్పందించి,ఇట్టి విషయంపై విచారణ జరిపి,చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అఖిల పక్ష పార్టీల నాయకులు,యువనాయకులు ఆకారం రమేష్,బండి శంకర్ సతీష్ కత్తి రమేష్,సోత్కు ఉదయ్,సీపెల్లి సాగర్,రాయబారపు కిరణ్ చిప్పకుర్తి శశిధర్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు స్నేహపూర్వక వాతావరణంలో బోధన అందించాలి






మంత్రి వివేక్ వెంకటస్వామి

**మంచిర్యాల,అక్టోబర్13 (సూర్యరేఖ)** ఉపాధ్యాయులు తమ విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి,స్నేహపూర్వక వాతావరణంలో బోధన అందిస్తే విద్యార్థులు మంచి పౌరులుగా, విజయవంతమైన వ్యక్తులుగా ఎదుగుతారని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాలేజ్,బాగ్ లింగంపల్లిలో నిర్వహిస్తున్న "విధ్వత 2025"మహోత్సవానికి సోమవారం తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ మహోత్సవం నాలుగు రోజుల పాటు అక్టోబర్ 13 నుంచి 16వ తారీకు వరకు విద్యా సాంస్కృతిక కార్యక్రమాలతో వైభవంగా జరగనుంది. కార్యక్రమ ప్రారంభానికి ముందు మంత్రి వివేక్ వెంకటస్వామి భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్,కేంద్ర మాజీ మంత్రివర్యులు స్వర్గీయ వెంకటస్వామి చిత్ర పటాలకు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి చదివి క్రమశిక్షణతో ఉంటే ఏదైనా సాధించగలరని పేర్కొన్నారు. "విధ్వత" వంటి మహోత్సవాలు విద్యార్థులలో పాఠన ప్రదర్శన అనుభవాన్ని పెంపొందించి భవిష్యత్తు విజయాలకు దారితీస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థి భాగస్వామిగా ఉండి,ప్రతి అనుభవం నుండి కొత్తగా నేర్చుకొని ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని మంత్రి మనస్పూర్తిగా ఆకాంక్షించారు. ఇంత మంచి, స్ఫూర్తిదాయకమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కాలేజ్ యాజమాన్యం, ప్రిన్సిపల్ నిర్వాహక బృందానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కలశాల కరస్పాండెంట్ సరోజ వివేక్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు నిర్వాహకులు పలువురు ప్రముఖులు, పాల్గొన్నారు.

# సామాస్ఫిట్ ఓపెన్ తాయ్‌క్వాండో ఛాంపియన్‌షిప్-2025 ఘనంగా నిర్వాహణ






**మణికొండ,అక్టోబర్13(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని సుందర్ గార్డెన్స్‌లో ఆదివారం మధ్యాహ్నం సామాస్ఫిట్ అకాడమీ ఆధ్వర్యంలో మూడవ ఓపెన్ తాయ్‌క్వాండో ఛాంపియన్‌షిప్ -2025 ను ప్రారంభించారు. సామాస్ఫిట్ వ్యవస్థాపకులు విజయ్‌కుమార్ సోమ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ ఛాంపియన్‌షి ప్‌లో మొత్తం 370 మంది క్రీడాకారులు పాల్గొని తమ తమ ప్రతిభలను సాయంత్రం వరకు చాటుకున్నారని తైక్వాండో ద్వారా యువత తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంతో పాటు అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి ఇది మంచి వేదిక అని తెలిపారు. అలాగే తైక్వాండో కేవలం క్రీడ మాత్రమే కాకుండా సెల్ఫ్ డిఫెన్స్ (ఆత్మరక్షణ), ఫిట్‌నెస్ కోసం అత్యుత్తమ మార్గమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ గ్రాండ్ మాస్టర్ జయంత్ రెడ్డి హాజరై తైక్వాండో పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు.అలాగే ఆటల పోటీలకు ప్రత్యేక అతిథులుగా సురేష్ దరెళ్ళి మలిక్ మొయిన్ హనుమంతు తదితరులు హాజరయ్యారని వివరించారు. సామాస్ఫిట్ కార్యక్రమాన్ని రాత్రి వరకు దిగ్విజయంగా నిర్వహించ బడిన తత్పర్యంతం విజేతలకు మెడల్స్ ప్రదానం చేయడం జరిగిందన్నారు. ఛాంపియన్‌షిప్ కోచ్‌లుగా రాజు,విశాల్,జై రామ్ ఇతరులు సక్రియంగా పాల్గొని క్రీడాకారులకు మార్గదర్శకత్వం వహించారు. సామాస్ఫిట్ అకాడమీ తరపున ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ పాల్గొన్న అతిథులకు ధన్యవాదాలు తెలిపారు.

# చట్ట రీత్యా డాక్టర్లు,నర్సుల పర్యవేక్షణలో పోలియో చుక్కలు వేయాలి



పుప్పాలగూడలో మాజీ చైర్మన్ నరేందర్



మణికొండ గార్డెన్‌లో చిన్నారికి పోలియో నివారణ చుక్కలు వేస్తున్న కాంగ్రెస్ నాయకుడు శ్రవణ్‌కుమార్



ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు

**మణికొండ,అక్టోబర్13(సూర్యరేఖ)** పోలీయో చుక్కలను చిన్నారులకు వేసే క్రమంలో కేవలం వైద్య నిపుణులు వేయాల్సిన అవసరం ఉందని,పరిపక్వత లేని రాజకీయ నాయకులు ఎలావేస్తారని ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు ప్రశ్నించారు.ప్రభుత్వం తలపెట్టిన పోలీయో చుక్కల పంపిణీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో డాక్టర్లు,నర్సుల పర్యవేక్షణలో మాత్రమే సజీవ వైరస్‌ను కలిగి ఉన్న పోలియో చుక్కలు వేయాలని అన్నారు.తద్వారా పిల్లలకు శాశ్వత పక్షవాతం నుంచి రక్షించడానికి చాలా ప్రభావవంతంగా పనిచేసే సురక్షితమైన వ్యాక్సిన్ అనారోగ్యంతో ఉన్న పిల్లలకు కూడా చుక్కల రూపంలో ఉన్న ఓరల్ పోలియో వ్యాక్సిన్ ను నోటి ద్వారా ఇవ్వవచ్చని తెలియజేశారు. అందుకు విరుద్ధంగా చాలా చోట్ల కొందరు రాజకీయ నాయకులు ఆ పోలీయో చుక్కలను పిల్లలకు వేయడం ఏంటని ప్రశ్నించారు.ఇలా చేయడం చట్టరీత్యా నేరమని తెలిసినా సంబంధిత అధికారులు నిమ్మకునీరెత్తినట్లు విచిత్రంగా ఉందని అన్నారు.పర్యవసానంగా జరుగరానీ ప్రమాదం ఏదైనా పిల్లలకు జరిగితే అందుకు ఎవరు బాధ్యతగా ఉంటారని దుయ్యబట్టారు.ఇకపై రాబోయే సమయంలో ఈ విషయమై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు హితవు చెప్పారు.లేని యెడల చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి కావలసిన చర్యల విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## మద్యం సేవించి వాహనం నడిపినట్లయితే చర్యలు తప్పవు..

ఎస్ఐ రాజేష్




**నిజాంపేట,అక్టోబర్13(సూర్యరేఖ)**మండల కేంద్రంలో ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో సోమవారం అర్ధరాత్రి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ చేపట్టామన్నారు. వాహన దారులు తప్పకుండా సీటు బెల్టు ధరించాలని లైసెన్స్,ఆర్ సి,ఇన్సూరెన్స్,కలిగి ఉండాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు. మదక ద్రవ్యాలు సరఫరా చేసినట్లయితే క్రిమినల్ కేసులు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జయపాల్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ సునీత కానిస్టేబుల్ అశోక్,విజయ్,రమేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం చేసిన డా.మోహన్ నాయక్..



**రామాయంపేట,అక్టోబర్13(సూర్యరేఖ)**రామాయంపేట మండలం దామరచెరువు గ్రామానికి చెందిన కుమ్మరిపల్లి కళావతి ఇటీవల అనారోగ్య కారణంతో మరణించారు.ఇట్టి సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ కు లీలా గ్రూప్ సభ్యులు తెలియజేయగా అయన సానుకూలంగా స్పందించి సోమవారం బాధిత కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆపదలో ఉన్నవారికి అప్పన్న హస్తం అందించేందుకు తాను బాధితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలియపరచారు.ఈ కార్యక్రమంలో లీలా గ్రూప్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దామరచెరువు గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం..




**రామాయంపేట,అక్టోబర్13(సూర్యరేఖ)**రామాయంపేట మండలం దామరచెరువు గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో నిరుపేద ప్రజల కోసం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా డా.మోహన్ నాయక్ మాట్లాడుతూ...దామరచెరువు గ్రామంలో ఉన్న నిరుపేద ప్రజలకు బిపి షుగర్ ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 500 మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు.మెదక్ నియోజకవర్గంలో నిరుపేద ప్రజల కోసం ఇంకా అనేక వైద్య శిబిరాలు నిర్వహించడానికి ఆ భగవంతుడి దయ ఉంటే మరెన్నో వైద్య సేవలు ప్రజలకు అందిస్తానని పేర్కొన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ ఉండాలని ఆయన తెలియపరచారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు లీల గ్రూప్ సభ్యులు డాక్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య 55

**జగిత్యాల :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమ వారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతు లను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సాను కూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపా లని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 55 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి. ఎస్ లత, బి.రాజగౌడ్, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధుసూధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ హరిణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ,ఉద్యానవన అధికారులకు ఐదు రోజుల శిక్షణ






**రాజేంద్రనగర్,అక్టోబర్13(సూర్యరేఖ)** అధికారులు క్షేత్ర స్థాయిలో రైతుల పురుగు మందుల వాడకం మీద అవగాహన కల్పించాలని ఈ మేరకు నిర్వహించే శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఐఏఎస్ అధికారిణి షేక్ యాస్మిన్ భాష అన్నారు.హైదరాబాద్ కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ ఉద్యానవన అధికారులకు ఐపీఎం మీద 5 రోజుల హెచ్ఆర్డీ శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి షేక్ యాస్మిన్ భాష ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.డీపీపీక్యూ అండ్ ఎస్, ఫరీదాబాద్ నుంచి వచ్చిన డాక్టర్ సునీత పాండే మన దేశంలో సీఐపీఎంసీ ఆఫీసులు సస్యరక్షణలో వాటి పాత్ర గురించి మాట్లాడారు.బెంగుళూరు నుంచి వచ్చిన డాక్టర్ జాయింట్ డైరెక్టర్ సిద్ధికి ఐపీఎం అవసరాన్ని వివరించారు.హైదరాబాద్ ఇంచార్జ్ సునీత మాట్లాడుతూ..రైతులు కోసం హైదరాబాద్ సీఐపీఎంసీ చేస్తున్న ఎఫ్ఎఫ్ఎస్, హెచ్ఆర్డీ,సర్వే వంటి కార్యక్రమాలను వివరించారు.వ్యవసాయ శాఖ నుండి గీత మాట్లాడుతూ.. కార్యక్రమం నీడ్ ఆఫ్ ది అవర్ అని పేర్కొన్నారు. ఈ 5 రోజుల శిక్షణ కార్యక్రమం కోఆర్డినేటర్ వెంకట రెడ్డి మాట్లాడుతూ.. అధికారులకు ఈ ఐపీఎం యొక్క అవసరాన్ని నొక్కి చెప్పి వ్యవసాయ ఉద్యానవన అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో నుంచి 40 మంది వ్యవసాయ ఉద్యానవన అధికారులు పాల్గొన్నారు.స్థానిక ఐజీఎంఆర్ఐ రాజేంద్రనగర్ సెమినార్ హాల్లో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సీఐపీఎంసీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# నీరటి తన్వీరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు పాలమాకుల సమస్యల వినతి





**శంషాబాద్,అక్టోబర్13(సూర్యరేఖ)** ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎంతగానో చొరవ చూపడం జరుగుతుందని మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీ రాజు ముదిరాజ్ అన్నారు.శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలోని కళాబాయి బస్తీవాసులు ఉదయం మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీ రాజు ముదిరాజ్‌తో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎమ్మెల్యేకు పలు విషయాలను వివరించారు.ఈ సందర్భంగా నీరటి తన్వీరాజు ముదిరాజ్ మాట్లాడుతూ..ఎన్నో ఏండ్ల నుంచి కాలనీలో డ్రైనేజీ మురుగునీరు సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరామన్నారు.ఈ మేరకు ఎమ్మెల్యే స్పందించి వెంటనే దానికి సంబంధించి నిధులు మంజూరు చేసి పని పూర్తి చేస్తానని మాట ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారంలో వెనక్కు తగ్గకుండా పని చేయడం జరుగుతుందని వివరించారు. అవసరమైతే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారం తీసుకొని ప్రజల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గుడాల ఇందిరా కృష్ణయ్య గౌడ్,కొడావత్ సరితా రవీందర్ నాయక్,పార్టీ మండల ఉపాధ్యక్షులు కోటేశ్వర్ గౌడ్,పార్టీ గ్రామ అధ్యక్షులు మనోజ్ కుమార్ ఉత్తమ్,కాలనీ వాసులు వెంకన్న పంతులు బోయ చెన్నయ్య సారా బాలరాజు చెవుల సురేష్,కావలి మల్లేష్,నీళ్ళ శ్రీనివాస్,బోయ రామచంద్రయ్య,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల్లో వచ్చే అనవసర లింకులను నమ్మొద్దు

**రాయికోడ్ మండల ఎస్సై చైతన్య కిరణ్**

**అందోల్,అక్టోబర్13(సూర్యరేఖ)** సామాజిక మాధ్యమాల్లో వచ్చే లింకులను నమ్మి ప్రజలు మోసపోవద్దని రాయికోడ్ మండలం ఎస్సై చైతన్య కిరణ్ ప్రజలకు సూచించారు.ఆన్లైన్ ఆఫర్లు,ఏపీకే ఫైల్స్ లాంటి నకిలీ లింక్స్ ఓపెన్ చేయవద్దని సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలన్నారు.ఈ మేరకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సైబర్ నేరాల నివారణకు అప్రమత్తతే ప్రధాన ఆయుధమన్నారు. సమాజంలో వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాలైన ఆన్‌లైన్ ఆఫర్లు,డిస్కౌంట్లు అంటూ ఫేక్ లింక్స్ పంపి ఖాతాలను ఖాళీ చేయడం,వాట్సాప్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌ల ద్వారా నకిలీ ఏపీకే ఫైల్స్ పంపించడం వంటి పద్ధతులు మోసగాళ్లు విస్తృతంగా ఉపయోగిస్తున్నారని ఇలాంటి విషయాల్లో ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. సోషల్ మీడియాలో కనిపించే ఆఫర్/డిస్కౌంట్ లింక్స్ ఎప్పటికీ ఓపెన్ చేయవద్దు,ఇలాంటి లింక్స్ లేదా ఫైల్స్‌ను ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దు ముఖ్యంగా వాట్సాప్‌లో వచ్చే ఏవైనా ఏపీకే ఫైల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయకండి మోసపూరిత ఏపీకే ఫైల్స్ ఉదాహరణలని వివరించారు.ట్రాఫిక్ చలాన్లు,ఏపికే ఆధార్,ఎస్బిఐ ఏపీకే రివార్డ్స్,పీఎం కిసాన్,ఏపీకే యూనియన్ బ్యాంక్ సిఎస్సి స్టేట్ బ్యాంక్,ఈ కేవైసీ,ఏపీకే,ఏ ఇతర ఫైల్,ఇలాంటి ఫైల్స్ ఓపెన్ చేసిన వెంటనే మీ ఫోన్ హ్యాక్ అవుతుందన్నారు.మీ ఫోన్ పూర్తిగా మోసగాళ్ల కంట్రోల్ లోకి వెళ్లిపోతుందని ఫోన్‌లో ఉన్న డేటా ఫోటోలు కాంటాక్ట్స్ దొంగిలించబడతాయన్నారు. బ్యాంక్ అకౌంట్స్ నుంచి డబ్బులు దోచుకుంటారని వివరించారు. మోసపూరిత లింక్స్ ఏపీకే ఫైల్స్ గమనించినట్లయి తే వెంటనే 1930 (సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్)కు కాల్ చేయాలని వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.



## కామారెడ్డిలో విచ్చలవిడిగా గుట్కా విక్రయాలు నిద్ర అవస్థలు అధికారులు..



**కామారెడ్డి,అక్టోబర్13 (సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా నిషేధిత అంబార్ మిరాజ్ పాన్ పరాక్ విమల్ జోడబెల్ వంటి మత్తు పదార్థాలు జోరుగా విక్రయాలు జరుగుతున్నాయి. అధికారులు మాత్రం అటువైపు చూడడం లేదు కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ పక్క ఉన్న పాన్ మసాలా షాప్ లో విచ్చలవిడిగా నిషేధిత అంబార్ మిరాజ్ విమల్ పాన్ పరాక్ సాగర్ వంటి మత్తు పదార్థాలు జోరుగా విగ్రహాలు జరుగుతున్నాయి.అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు.అంబర్ మిరాజ్ జోధాబాయల్ వంటి తంబాకు సేవిస్తే క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్య నిపుణులు చెప్తున్నారు.ప్రభుత్వం కూడా వీటిపై ప్రచారం చేస్తున్నారు.అయినా కొందరు దొంగచాటున నిజామాబాద్ నుండి తెచ్చి అధిక లాభాలకు అమ్ముతున్నారు.నిరుపేద ప్రజల ప్రాణాల మీదికి తెస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని కామారెడ్డి జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ ఇసుక రవాణా లారీ స్వాధీనం..




**రామాయంపేట,అక్టోబర్13(సూర్యరేఖ)** రామాయంపేట ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ లారీని అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఫారెస్ట్ రేంజ్ అధికారి విద్యాసాగర్ వివరాల ప్రకారం, ఖాజాపూర్ సెక్షన్ పరిధిలో ఆదివారం రాత్రి ప్రత్యేక తనిఖీల సమయంలో అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ లారీని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...“ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవు..ప్రకృతి సంపదలను దోచుకునే ప్రయత్నాలు ఏవీ సహించబోమని హెచ్చరించారు. లారీ యజమానిపై సంబంధిత ఫారెస్ట్ సెక్షన్ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసినట్లు విద్యాసాగర్ వెల్లడించారు.అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక దళాలను ఏర్పాటు చేసి పర్యవేక్షణను మరింత కఠినతరం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## పోడు భూములకు పంట రుణాలు ఇవ్వాలి

**గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్**



**జయశంకర్ భూపాలపల్లి :** అటవీపట్టాలు పొందిన రైతులందరికీ వంట రుణాలు ఇవ్వాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారుసోమవారం రోజున మహాదేవపూర్ మండలం యూనియన్ బ్యాంక్ మేనేజర్ మరియు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కి అటవి పట్టాలు పొందిన రైతులందరికీ పంట రుణాలు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాదేవపూర్ పలిమల మండలాలకు సంబంధించిన ఆదివాసి రైతులు అటవి పట్టాలు పొంది ఉన్నప్పటికీ బ్యాంకుల నుండి ఎలాంటి పంట రుణాలు కల్పించకపోవడంతో ఆదివాసి రైతులు చేసిన పంటను రక్షించుకోవడానికి ప్రైవేటు గడ్డి వ్యాపారస్తుల వద్ద, మైక్రో ఫైనాన్స్ వద్ద అధిక వడ్డీలకు అప్పులు తీసుకొని ఆరుగాలం కష్టపడి పండించిన పంట మొత్తం తీసుకున్న అప్పు తీర్చడానికి సరిపోవటం లేదని అదేవిధంగా ఫెర్టిలైజర్స్ షాపులలో ఉద్దెర ఖాతాలు పెట్టి మందులు తీసుకొని మోసపోతున్నారని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అటవీ పట్టాలకు పంట రుణాలు ఇస్తావుంటే ఈ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇవ్వక పోవడం ఈ దుస్థితికి కారణం ఎవరు అని ప్రశ్నించారు అప్పుల ఊబిలో కోరుకుంటున్న రైతులను కాపాడాల్సిన కనీస బాధ్యతను కూడా అధికారులు ఇక్కడి పాలకులకు లేకపోవడం సిగ్గుచేటన్నారు, వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించి జిల్లా కలెక్టరేట్ ముందు ఆందోళన పోరాటాలకు పూనుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు మాజీ ఉపసర్పంచ్ మడే సత్యనారాయణ తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులుపెద్ది.శేఖర్, రామినేని రాజబాబు తోలం బిక్షపతి మేడే సురేష్ జనగామ ముత్తయ్య తదితరులు ఉన్నారు.




# ఆ కంట్రోల్ ఎప్పుడూ వాళ్లకివ్వొద్దు.. సిద్దుజొన్నలగడ్డ స్టైల్‌లో తెలుసు కదా ట్రైలర్

సిద్దుజొన్నలగడ్డ నటిస్తున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ తెలుసు కదా. నీరజ కోన డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో శ్రీనిధి శెట్టి, రాశీఖన్నాఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. నువ్వేరోజైతే నీ ఆడదానికెళ్లి నీకన్నీళ్లు, నీ బాధ చూపిస్తావో.. ఆరోజు నువ్వే నీ జుట్టు తీసుకెళ్లి దాని చేతిలో పెట్టినోడివవుతవ్ బ్రదర్.. ఆ కంట్రోల్ ఎప్పుడూ వాళ్లకివ్వొద్దు.. పవర్ సెంటర్ ఎప్పుడూ ఇక్కడ మెయింటైన్ అవ్వాలి అంటూ సిద్దు స్టైల్‌లో సాగుతున్న డైలాగ్స్‌తో మొదలైంది ట్రైలర్. ఎవరిని ప్రేమించాలి.. ఎంత ప్రేమించాలి.. ఎలా ప్రేమించాలి అనేది మన కంట్రోల్‌లో ఉండాలి.. సిద్దు చెప్తున్న డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. నిన్న చూస్తే భయమేస్తుంది అని రాగ (శ్రీనిధి శెట్టి) అంటుంటే..భయపడు అయితే అంటున్నాడు సిద్దు (వరుణ్). నిన్ను చేసుకుంటే నా లైఫ్ బాగుంటుందని గ్యారంటీ ఇవ్వగలుగుతావా.. ? అంజలి (రాశీఖన్నా) అడుగుతుంటే నీకు గ్యారంటీ, వారంటీలు ఇవ్వడానికి నేనేం సేల్స్‌మెన్ కాదంటున్నాడు. సినిమా ట్రయాంగిల్ స్టోరీ నేపథ్యంలో సాగనున్నట్టు ట్రైలర్ హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రంలో వైవా హర్ష కీలక పాత్రలో నటిస్తుండగా.. నేషనల్ అవార్డు విన్నింగ్ ఎడిటర్ నవీన్ నూలి ఈ చిత్రానికి పనిచేస్తున్నాడు. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నాడు. స్టైలిష్ట్‌గా పాపులర్ అయిన నీరజ కోన ఈ సినిమాతో దర్శకురాలిగా అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అయింది.




# నక్సలైట్‌గా ఆనంద్‌దేవరకొండ.. Takshakudu లుక్ వైరల్



బేబి సినిమాతో సూపర్ హిట్టు కొట్టాడు ఆనంద్‌దేవరకొండ. ఆ తర్వాత వినోద్ అనంతోజ్ డైరెక్షన్‌లో నటించిన మిడిల్ క్లాస్ మెలోడీస్ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. వినోద్ అనంతోజ్, ఆనంద్ దేవరకొండ కాంబోలో మరో సినిమా రాబోతుంది. ఈ ఇద్దరూ ఈ సారి విభిన్న కథాంశంతో వస్తున్నట్టు తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ చెబుతోంది. ఆనంద్ దేవరకొండ నటిస్తున్న నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్ Takshakudu. ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటిస్తూ టైటిల్, ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఇందులో ఆనంద్ దేవరకొండ నక్సలైట్‌గా కనిపించబోతున్నట్టు క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. వేటగాడి చరిత్రలో జింకలు దోషులు.. అనే క్యాప్షన్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీలో లాపతా లేడీస్ ఫేం నటాన్షి గోయెల్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రీమియర్ డేట్‌తోపాటు ఇతర వివరాలపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనుంది ఆనంద్ దేవరకొండ టీం. తిరుగుబాటు ప్రతీకార డ్రామా నేపథ్యంలో వచ్చే ఈ చిత్రంపై ఫస్ట్ లుక్‌తో అంచనాలు పెరిగిపోతున్నాయి.

# 'జగద్ధాత్రి' సీరియల్ హీరోయిన్‌కి పెళ్లి కళ.. ప్రియుడు ఎవరంటే?

తెలుగు సీరియల్ నటి గుడ్ న్యూస్ చెప్పేసింది. ఆమెనే 'జగద్ధాత్రి' సీరియల్ హీరోయిన్ దీప్తి మన్నె. పదిరోజుల క్రితం తన ప్రేమ విషయాన్ని బయటపెట్టిన ఈమె.. ఇప్పుడు ప్రియుడిని పరిచయం చేసింది. ఇద్దరు జంటగా, రొమాంటిక్‌గా దిగిన ఫొటోలని సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. తోటీ నటీనటులు ఈమెకు శుభాకాంక్షలు చెబుతున్నారు. ఇంతకీ దీప్తి ప్రియుడు ఎవరు? తెలుగులో సీరియల్స్ అనగానే కన్నడ నటులే గుర్తొస్తారు. అలాంటి వాళ్లలో దీప్తి మన్నె ఒకరు. బెంగళూరులో పుట్టిన ఈ బ్యూటీ తొలుత కన్నడలో సీరియల్స్, సినిమాలు చేసింది. తర్వాత తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. గత కొన్నేళ్లలో 'రాధమ్మ కూతురు', 'జగద్ధాత్రి', 'పద్మావతి' తదితర సీరియల్స్ చేసింది. ఇక సెలవ్ అనే తెలుగు మూవీతో పాటు యెవన్, దేవదాస్ బ్రదర్స్, కర్త, హింగ్యాకే, నమ్మూర హైక్లు అనే కన్నడ చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం తాను రోహన్‌తో ప్రేమలో ఉన్నానని దీప్తి.. ఇన్ స్టా వేదికగా బయటపెట్టింది. ఇతడికి ఇండస్ట్రీతో సంబంధం లేనట్లు తెలుస్తోంది. 'డియర్ రోహన్. నీ కోసమే ఇన్నాళ్లుగా నేను ఎదురుచూస్తున్నాను. నాకు దక్కిన మరపురాని బహుమతి నువ్వు. నన్ను కోరుకున్నందుకు థ్యాంక్యూ. ఐ లవ్ యూ' అని ప్రియుడి గురించి దీప్తి చెప్పుకొచ్చింది. ప్రస్తుతానికైతే పరిచయం చేసింది. త్వరలో నిశ్చితార్థం, పెళ్లి ఉండొచ్చని తెలుస్తోంది. బహుశా ఈ ఏడాది పూర్తయ్యేలోపు శుభకార్యాలు చేస్తారేమో!



# 'కె. ర్యాంప్' సినిమాతో రీఎంట్రీ ఇస్తున్న ఒకప్పటి హీరోయిన్

టాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్స్‌గా గుర్తింపు పొందిన వారు ఇప్పుడు మళ్లీ రీఎంట్రీ ఇస్తున్నారు. ఈ క్రమంలోనే జెనీలియా, భూమిక, అన్ను, లయ, రంభ, మీనా, విజయశాంతి,సంగీత వంటి హీరోయిన్లు రీఎంట్రీ ఇచ్చారు. వీరిలో కొంతమంది మెప్పించారు కూడా. అయితే, తాజాగా ముంబై బ్యూటీ కామ్న జెర్మలానీ టాలీవుడ్‌లోకి మరో ఛాన్స్ కోసం వచ్చేసింది. కిరణ్ అబ్బవరం సినిమా కె.ర్యాంప్‌తో ప్రేక్షకులను పలకరించనుంది.2005లో తెలుగులో వచ్చిన ప్రేమికులు సినిమా ద్వారా ఆమె సినీరంగ ప్రవేశం చేసింది. తన మూడో చిత్రమైన రణంతో బాగా పాపులర్ అయింది. అయితే, ఆ తర్వాత కింగ్, సైనికుడు వంటి సినిమాల్లో కనిపించినా పెద్దగా ప్రభావం చూపించలేదు. 2013లో చివరిగా శ్రీ జగద్గురు ఆది శంకర మూవీలో మాత్రమే కనిపించింది. సుమారు 12 ఏళ్ల తర్వాత మళ్లీ తెలుగు వెండితెరపైకి కామ్నా జెర్మలానీ రానుంది. కామ్నా జర్మలానీ 2014, ఆగస్టు 11న బెంగళూరుకు చెందిన పారిశ్రామికవేత్త సూరజ్ నాగ్ పాల్‌ను వివాహం చేసుకుంది. సినిమా ఛాన్సుల కోసం ఈ విషయాన్ని కూడా ఆమె కొంత కాలం దాచింది. అయినప్పటికీ అవకాశాలు మాత్రం రాలేదు. ఇన్నేళ్ల తర్వాత ఆమె కె.ర్యాంప్‌తో వస్తుంది. అయితే, ఎంతమాత్రం విజయం సాధిస్తుందో చూడాల్సి ఉంది. రీసెంట్‌గా జూనియర్ సినిమాతో జెనీలియా మెప్పించింది. కానీ, తమ్ముడు సినిమాలో లయ పాత్ర అంతగా క్లిక్ కాలేదని చెప్పాలి. మరోవైపు సంగీత మాత్రం రీఎంట్రీలో చాలా సినిమాలతో అదరగొట్టేస్తుంది. అయితే.., భూమిక, మీరా జాస్మిన్, సదా వంటి స్టార్స్ ఇప్పటికే గట్టిపోటీ ఇచ్చేందుకు రేసులో ఉన్నారు.

# దీపిక అడిగితే ఇవ్వాల్సిందే.. మేమూ మనుషులమే!



మిగతా ఇండస్ట్రీల మాదిరిగా సినీ పరిశ్రమ ఓ పద్ధతి ప్రకారం లేదు. ఇక్కడ పనిగంటలు కరెక్ట్‌గా ఉండవు. అన్నిచోట్లా ఉన్నట్లుగానే ఇక్కడ కూడా ఎనిమిది గంటలు పనిచేసే విధానాన్ని అనుసరించాలని బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె కొంతకాలంగా డిమాండ్ చేస్తోంది. చిన్న, మధ్యతరహా సినిమాలకు ఈ డిమాండ్లు సెట్ అవుతాయేమో కానీ భారీ బడ్జెట్ చిత్రాలకు వీటిని ఫాలో అవడం కష్టం! ఈ కారణం వల్లే స్పిరిట్, కల్కి 2898 ఏడీ వంటి సినిమాలు దీపిక చేజారిపోయాయి. దీపిక డిమాండ్ గురించి తాజాగా అర్జున్ రెడ్డి హీరోయిన్ షాలిని పాండే స్పందించింది. ఆమె మాట్లాడుతూ.. నాకు దీపికా పదుకొణె అంటే చాలా ఇష్టం. స్కూల్‌లో చదువుకునే రోజుల నుంచి తనను చూస్తున్నాను. ఆమె జర్నీని ఫాలో అయ్యాను. తనొక గొప్ప యాక్టర్. తనకు ఏది అవసరమో దాని గురించి నిర్భయంగా మాట్లాడుతుంది. మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమని నొక్కి చెప్పింది. తనవల్లే మేమందరం మానసిక ఆరోగ్యం గురించి ఓపెన్‌గా మాట్లాడగలుగుతున్నాం. తను కోరుకున్నది తనకు దక్కాల్సిందేనని నా అభిప్రాయం అని చెప్పుకొచ్చింది. అటు కొంకణ సేన్ శర్మ మాట్లాడుతూ.. మేమేం సర్జరీ చేసే డాక్టర్స్ కాదు కదా.. మేమూ మనుషులమే! మాకూ చిన్నపాటి బ్రేక్స్ కావాలి అని పేర్కొంది. షాలిని పాండే తొలి చిత్రం అర్జున్ రెడ్డితో బాగా పాపులర్ అయింది. తమిళ, హిందీ భాషల్లో సినిమాలు చేసింది. డబ్బా కార్టెల్ అనే వెబ్ సిరీస్‌లోనూ తళుక్కుమని మెరిసింది. ధనుష్ ఇడ్లీ కొట్టు మూవీలో కీలక పాత్ర పోషించింది. ఈ మూవీ అక్టోబర్ 1న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో ఓ సినిమా చేస్తోంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,